
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 29, అక్టోబర్ 2023 16 పేజీలు



## ఇ -ఫైలింగ్ సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు



16లో...



- కుదిరిన కాంగ్రెస్, వామపక్షాల పొత్తు
- సీట్ల ప్రకటనే తరువాయి
- కొనసాగుతున్న రాజీనామాల పరంపర
- ఊపందుకున్న పార్టీల్లో చేరికలు

## సీట్ల ఖరారుపై నెలకొన్న

# ఉత్కంఠ



**ప్రభాతవార్త సూర్యాపేట:** కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి రెండు జాబితాలు ప్రకటించినప్పటికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ప్రకటించక పోవడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. సహనం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సూర్యాపేట నియోజకవర్గం నుండి మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపిసిసి ప్రచార కార్యదర్శి పటేల్ రేమేష్‌రెడ్డిలు టిక్కెట్ సాధించేందుకు తీవ్రంగా పోటీపడుతున్నారు. దీంతో పార్టీ అదిష్టానం కూడా అభ్యర్థి ఖరారులో ఆచితూచి వ్యవహరిస్తుంది. వీరి ఇరువురు తీవ్రస్థాయిలో టిక్కెట్‌కు కొద్ది రోజులుగా ప్రయత్నిస్తున్నారు. రెండవ జాబితాలో తప్పనిసరిగా ప్రకటిస్తారని ఎదురుచూసిన వారికి నిరాశే ఎదురైంది. వారికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యులపై ఒత్తిడి తెస్తుండటంతో టిక్కెట్ ఖరారులో జాప్యం జరుగుతుందనే ప్రచారం జరుగుతుంది.

2 లో..




## కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తోడేలుకు గొర్రెను అప్పజెప్పినట్లే

### బ్యాంకు దోపిడి బ్యాంకు దోపిడి దొంగలను నమ్మొద్దు

- *బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లాలి*
- *రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రవీందర్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలి*

*రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి*

**దేవరకొండ ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తోడేలుకు గొర్రెను అప్పజెప్పినట్టేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నాయకులు బాగపడ్డారు తప్ప ప్రజలు మాత్రం బాగుపడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దొంగలకు అధికారం ఇచ్చినట్లేనని అన్నారు. కాంగ్రెస్ నాయకుల్లాగా రవీంద్ర కుమార్ ఎలాంటి బ్యాంకు దోపిడీ చేయలేదని, 24 గంటలు ప్రజల కోసం పనిచేసే రవీంద్ర కుమార్ ఎవరిని ఇబ్బంది పెట్టకుండా చీమ కుట్టినట్లుగా బాధ పెట్టకుండా నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి తమ లక్ష్యంగా పని చేయడం జరిగిందన్నారు.

వివరాలు 2 పేజీలో...

## నెత్తురోడిన జాతీయ రహదారి

- ఆగిఉన్న ట్రక్కును ఢీకొన్న బస్సు
- ప్రమాదంలో డ్రైవర్ మృతి, 8 మందికి గాయాలు

9




## కమిషన్ల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను పంపిస్తున్న ప్రభుత్వ డాక్టర్లు

– *ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్, డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి*

– *వైఎస్ఆర్‌సీపీ నాయకుడు అతహర్ డిమాండ్*

వివరాలు 16 పేజీలో...

# సీట్ల ఖరారుపై నెలకొన్న ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి

ఇరువురిలో ఎవ్వరికి టిక్కెట్ కెటాయించిన సమన్వయపర్చక పోతే ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో పార్టీ అదిష్టానం అన్ని కోణాల్లో ఆలోచిస్తుంది. ఇప్పటికే సూర్యాపేటలో బిఆర్ఎస్ నుండి మం త్రి జగదీశ్వర్‌రెడ్డి, బిఎస్‌పి నుండి వట్టే జానయ్య పోటీలో నిలిచారు. ప్రచారం కూడా ముమ్మరం చేశారు. హ్యాట్రిక్ సాధించాలని అభివృద్ధి మంత్రంతో ప్రచారం చేస్తున్న జగదీశ్వర్‌రెడ్డికి గట్టిపోటీ ఇవ్వాలంటే కాంగ్రెస్ నుండి కూడా సమర్ధవంతమైన అభ్యర్ధిని నిలబెట్టి అంతా ఐక్యంగా పనిచేయాల్సి ఉంటుంది. అభ్యర్ధిని ఖరారు చేయడంలోనే జాప్యం జరిగితే ఆ తరువాత ఏర్పడే సమస్యలు పరిష్కరించేదేలా అనే సందేహం కాంగ్రెస్ అశావాహుల్లో , పార్టీశ్రేణుల్లో నెలకొంది. తుంగతుర్తి నియోజకవర్గం నుండి అద్దంకి దయాకర్‌తో పాటు మరికొందరు టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. దయాకర్‌కు టిక్కెట్ ఖరారు కావచ్చని ప్రచారం జరుగుతున్నప్పటికి జాప్యం జరుగుతుండటంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈనెల 27న కాంగ్రెస్‌లో చేరిన మోత్కుపల్లి నర్సింహులు తుంగతుర్తి టిక్కెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. మొదటి నుండి పార్టీని అంటిపెట్టుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిక టిక్కెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న అశావాహులు అంటున్నారు. మునుగోడు టిక్కెట్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చినట్లుగానే తుంగతుర్తి తెరపైకి కొత్తవారిని ప్రవేశపెడుతారా అనేది చర చ్చనీయాంశం అయింది. ఒక్కటి రెండు రోజుల్లో ఈరెండు నియోజకవర్గా లపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ వామపక్షాల పొత్తు కుదిరిన నేపథ్యంలో సిపిఎం, సిపిఐకి చెరో రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ నిర్ణయించింది. పొత్తుల నేపథ్యంలో మిర్యాలగూడ ఎట్టి పరిస్థితుల్లో సిపిఎంకు ఇవ్వక తప్పదు. దీంతో పాటు ఖమ్మం జిల్లా వైరా కూడా సిపిఎం కెటాయించనున్నారు. సిపిఐకి కొత్తగూడెం, చెనూ న్నర్ నియోజకవర్గాలను కెటాయించేందుకు కాంగ్రెస్ నిర్ణయించినట్లు సమాచారం. మునుగోడు ఇవ్వాలని సిపిఐ పట్టుబట్టినప్పటికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఇవ్వడంతో సిపిఐ పెట్టుకున్న ఆశలు నీరుగారాయి. వామపక్షాల ప్రాబల్యం ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఎక్కువగా ఉంది. దీంతో నాలుగు సీట్లు కెటాయించి రాష్ట్రంలో మిగిలిన నియోజకవర్గాల్లో కూడా వామపక్షాల్లో పొత్తు కొనసాగిస్తే లబ్ధిపొందవచ్చు అనే ఆలోచనతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. ప్రతి నియోజకవర్గంలో కొంత మేరకు వామపక్షాల ఓటు బ్యాంక్ ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్ధులకు ప్రయోజనం కలగనుంది. కాంగ్రెస్, వామపక్షాల పొత్తు సీట్ల కెటాయింపు ఖరారు అయినప్పటికి ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్నందున ఈలోపే సీట్లు ఖరారు చేసి అసమ్మతి వాదులను బుజ్జగించే చర్యలు చేపట్టేందుకు కాంగ్రెస్ సమాయత్తమవుతుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభకానున్న నేపథ్యంలో రాజీనామాల పరంపర కొనసాగుతుంది. అసంతృప్తి, అసమ్మతి వాదులు ఆయా పార్టీలను వీడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరి వెంటనే టిక్కెట్ సాధించారు. అదేవిధంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, నేతి విద్యాసాగర్, కపిలవాయి దిలీప్‌కుమార్ తదితరులు కాంగ్రెస్ తీర్ధంపుచ్చుకున్న సంగతి తెలిసిందే. రోజురోజుకు చేరికల పర్వం తీవ్రమవుతుంది. కోదాడ మాజీ ఎమె ్మల్యే వేనేపల్లి చందర్‌రావుతో పాటు ఆయన వరీ ్గయులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. హుజూర్‌నగర్, నేరెడుచర్ల, గరిడెపల్లి, మఠంపల్లి మండలాల్లో కూడా పలువురు నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్, బిజెపి పార్టీల్లో చేరారు. సూర్యాపేటలో బిజెపి సీనియర్ నాయకులు అయోధ్య మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మునుగోడులో రాజగోపాల్‌రెడ్డికి టిక్కెట్ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వంతంత్ర అభ్యర్ధిగా పోటీచేస్తానని ఆయన ప్రకటించారు. గత 15నెలలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను పట్టుకుని పార్టీ పటిష్టతకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న తనకు టిక్కెట్ ఇవ్వక పోవడం అన్యాయమని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉన్నందున ఆయా పార్టీల్లో చేరికలు మరింత పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ మూడు స్థానాలు, బిజెపి 8స్థానాల్లో అభ్యర్ధులను ప్రకటించాల్సి ఉంది. అభ్యర్ధుల ప్రకటన అనంతరం ఆయా పార్టీల్లోకి మరిన్ని చేరికలు ఉండనున్నాయి.

# రాయిగిరిలో పోలీస్ కవాతు



**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరిలో శనివారం సాయంత్రం భువనగిరి మండలం నాయిగిరి గ్రామంలో రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్క పౌరుడు నిర్భయంగా ఓటు వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం పోలీస్ కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు, కె జెండగా, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, అడిషనల్ డిసిపి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఏసిపి ఎస్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, రూరల్ సీఐ సత్యనారాయణ యాదవ్, ఎస్సై వి సంతోష్ కుమార్, తాసిలా ్ధరులు, ఇతర జిల్లా, మండల స్థాయి, అధికారులు, కేంద్ర బలగ పోలీసులు, జిల్లా సివిల్, ఏఆర్ పోలీసులు,మహిళాసంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీలను మర్యాదపూర్వకంగా కలిసిన కుంభం అనిల్‌రెడ్డి



**వలిగొండ ప్రభాతవార్త:** భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కుంభం అనిల్ కుమార్ రెడ్డి టిక్కెట్టు వచ్చిన సందర్భంగా శనివారం ఎంపీలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టిక్కెట్ ఇవ్వడానికి సహకరించిన ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుని భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి సోనియాగాంధీకు కానుకగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి టిక్కెట్ వచ్చినందుకు అభినందనలు తెలిపారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపుకు తమ వంతు సహాయ సహకారాలు మిండుగా ఉంటాయని తెలియజేశారు.





# కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తోడేలుకు గొర్రెను అప్పజెప్పినట్లే

మొదటి పేజీ తరువాయి


గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దేవరకొండలో కాంగ్రెస్ నాయకులు బ్యాంకు దోపిడీ చేసిన విషయం ప్రజలు గమనించాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు కరెంటు బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానికి దక్కిందన్నారు. అంతేకాకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ఉందన్నారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రతి గడపగడపకు చేర్చాలన్నారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంపై చర్చ జరగాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తాడని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్ధి రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. కోట్ల నిధులు తీసుకువచ్చి దేవరకొండ నియోజకవర్గం ముందుకు తీసుకుపోవడం జరిగిందన్నారు. అధికారంలో ఉండి ఏం చేయని కాంగ్రెస్ నాయకులు మళ్లీ మోసం చేయడానికి కుట్ర పన్నారన్నారు. ఎమ్మెల్యేగా మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే దేవరకొండ నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే దోపిడికి ఓటు



వేసినట్టేనని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పిటిసీలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్‌లు, రైతుబంధు అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్‌పై ఆహార పదార్ధ అధికారుల దాడులు, కేసులు

**భువనగిరి ప్రభాతవార్త :** భువనగిరి పట్టణంలోని పలు హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు ఆకస్మికంగా దాడులు జరిపారు. హోటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపిల్స్ కల్తీ అని తెలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రజలకు అందించే ఆహార పదార్ధాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.








# నేడు బుద్ధ వనములో బుద్ధ ధాతువుల ప్రతిష్టాపన

*నాగార్జునసాగర్,అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్‌లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనములో నేడు అనగా ఈనెల 29వ తేదిన ఆదివారం బుద్ధ ధాతువులను ప్రతిష్టాపన చేస్తున్నట్లుగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. మయన్మార్ ప్రభుత్వం నుండి కంబోడియా సంఘ రాజుకు అందించబడిన బుద్ధుని మరియు అతని శిష్యుల 8 మంది పవిత్రమైన దాతువులను ఇండోనేషియాలో నిర్వహించిన బుద్ధపూజా మహోత్సవంలో గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్‌కు అంద జేయబడ్డాయి. ఇంత పవిత్రమైన బుద్ధుని మరియు బుద్ధుని అను చరులైన 8మంది దాతువులను ఇండోనేషియా నుండి తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జున సాగర్‌లో నిర్మించిన బుద్ధవనం మహాస్థూపంలో ప్రతిష్ఠించ నున్నారు. ఈ సందర్భంగా ఈనెల 29న కార్యక్రమం విజయవంతం చేయటానికి తెలంగాణరాష్ట్ర పర్యాటక ఏర్పాట్లు చేస్తుంది. ఈకార్యక్రమానికి పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు పర్యాటక సంస్థ ముఖ్య అధికారులు, బౌద్ధ భిక్షువులు, బౌద్ధ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.



## బీబీనగర్ మండల ప్రజలకు ఉచిత టోల్ ప్లాజాలో వాహనాల ప్రవేశం కల్పించాలి

*బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలానికి చెందిన ప్రజల వాహనాలకు గూడూరులోని టోల్‌ప్లాజాలో ఉచితంగా వాహనాల ప్రవేశాన్ని కల్పించాలని హోలియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీబీనగర్ నుంచి గ్రాదమ ప్రజలు నిత్యం నిత్యవసర సరుకులు, కూరగాయలు, వైద్యం, పాఠశాలలు, కళాశాలలు, శుభ కార్యాలకు, వ్యక్తిగత అవసరాల కోసం భువనగిరికి వెల్తుంటారని, ఆ సమయంలో టోల్ రుసుము చెల్లించలేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆధార్ కార్డును ప్రామాణి కంగా చేసుకుని ఉచిత టోల్ ప్రవేశం కల్పించాలని ఆయన కోరారు. అదే విధంగా స్థానిక పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై టోల్ ప్లాజా అధికారులతో సమీక్షించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెంకు చెందిన సారిపల్లి వెంకటేశం(37) మతి స్థిమితం లేక గత రెండు రోజుల క్రితం ఇంటి నుంచి సైకిల్‌పై వెళ్లాడని, నేటి వరకు అతడి ఆచూకి లభించలేదని తప్పిపోయిన వ్యక్తి సోదరుడు సారిపల్లి సత్యనారాయణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి వెళ్లిన సమయంలో సైకిల్‌పై అల్లందేవిచెర్వు గ్రామం వైపు వెళ్లినట్లు గ్రామానికి చెందిన పలువురు తనకు తెలిపారని, గ్రామ పరిసరాల్లో, సమీప బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

## సర్కిల్ క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

యువత స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవడం అభినంద నీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ లోని బంగారిగడ్డ ప్రాంతంలో దసరా సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించేలా స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తల్లిదండ్రులు కూసుకుంట్ల కమలమ్మ-జంగారెడ్డిల జ్ఞాపకార్థం కెజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతలకు ఆయన బహు మతులు అందజేశారు. మొదటి బహుమతి కింద బంగారిగడ్డ టీంకు రూ.30 వేల నగదుతో పాటు కప్పు, రన్నర్‌గా లక్కారం టీంకు రూ.15 వేలతో పాటు కప్పులను సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ బాబా షరీఫ్, సుల్తాన్ రాజులతో కలిసి ఆయన విన్నర్, రన్నర్ కప్పులను అందజేశారు. క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్కంటి రాంరెడ్డి, బొబ్బిళ్ల మురళి, అబ్దుల్లా తదితరులున్నారు.



## బిఆర్‌ఎస్‌కు మరో షాక్

### మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్ రాజీనామ

*గరిడేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్ శనివారం పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామ చేసినట్లు విలేకరులకు తెలిపారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బాధ్యతతో పనిచేశానని, కొంతకాలంగా పార్టీలో కావాలని తనని అవమానాలకు మానసిక వేదనకు గురిచేశారని తెలిపారు. దీంతో మండల పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకోవడమే కాకుండ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామ చేసినట్లు తెలిపారు. ఈవిషయాన్ని ఎంపి బడుగుల లింగయ్య యాదవ్‌కు తన రాజీనామ లేఖ పంపినట్లు ఆయన తెలిపారు.

## పిల్లుట్ల రఘును గెలిపించండి

*గరిడేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



హుజుర్‌నగర్ నియోజకవర్గంలో ఏఐఎఫ్‌బి పార్టీ అభ్యర్ధి పిల్లుట్ల రఘుని గెలిపించాలంటు ఆపార్టీ నాయకులు కార్యకర్తలు వాడవాడల ప్రచారం చేపట్టారు. బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన నాయకుడు రఘును గెలిపంచాలని కోరారు. గరిడేపల్లిలో శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పేదల ఆశాజ్యోతిగా నిలిచిన బలహీన వర్గ నాయుకుడైన పిల్లుట్ల రఘు విజయం కోసం అందరు ఆశిర ్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌బి పార్టీ నాయకులు మన్నెం వేణు, యాదవ్, బొమ్మ వెంకటేశ్వర్లు, వల్లపుదాసు జోష్, జాల కార్తీక్, కానుగు అనిల్, గుంజ సందీప్, మన్నెం నవీన్, గోపి, రాంబాబు, అనంత అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : కుందూరు జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ధి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం యాచారం గ్రామాని కి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ చేస్తున్న ఎమోసపూరిత హామీలను నమ్మవద్దని వచ్చే ఎన్నికల్ల కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో రిటైర్డ్ ఎమ్అర్‌వో యాచారం యాకోబు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ యాచారం పెద్దరాములు, యాచారం ఏసయ్య, అంజయ్య, రాజు, ప్రసాద్ తదితరులు చేరగా కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, గట్టుపల్లి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసంతృప్తి నాయకులకు ఎమ్మెల్యే బుజ్జగింపు

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*



గత కొంత కాలంగా ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్న బీఅర్ఎస్ నాయకులు, జిల్లా మున్సిపాలీ ఫోరం చైర్మన్, మున్సిపాలిటీ బీఅర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి గంగాభవాని దంపతులను, ఉద్యమకారుడు వడ్డే సతీష్‌రెడ్డి తదితరులను శనివారం ఎమ్మెల్యే నోముల భగత్ వారి నివాసానికి వెళ్లి బుజ్జగించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భవిష్యత్‌లో మరన్ని అవకశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. వారి వెంట బీఅర్ఎస్ నాయకులు మున్సిపాల్ చైర్‌పర్సన్ నల్లగొండ సుధాకర్, 11వ వార్డు అధ్యక్షులు రావిళ్ల చెన్నయ్య, పట్టణ కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, రావులపాటి ఎల్లయ్య, గడ్డం సోము, దుర్గాప్రసాద్, రమణమ్మ, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## గుండ్లబావిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



జుప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ సింగిల్‌విండో సిఇఓ వై.రమేష్ అన్నారు. మండలంలోని గుండ్లబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, తాళ్లసింగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం ఐకెపి కేంద్రాలను ఆయన శనివారం ప్రారంభించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన పక్షంలో కాంటాలు వేగవంతంగా అవుతా యన్నారు. ఈ విషయాన్ని రైతులు పరిగణలోకి తీసుకుని కల్లాల వద్దనే శుద్ధి చేసుకుని కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగ మల్లారెడ్డి, శాగ అంజిరెడ్డి, మల్లేశం, శంకరయ్య, రాంరెడ్డి, మల్లేశం, సిబ్బంది శేఖర్, వేణు, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, రాంచంద్రారెడ్డి, శ్రీను తదితరులున్నారు.

# ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి ఎన్నికల ప్రచార సభలా..?

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

వాహనాల్లో లెక్కకు మించి ప్రజలను ఎక్కించి ఎన్నికల ప్రచార సభలకు తరలిస్తూ రాజకీయ పార్టీల నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న తీరు గర్హనీయమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ..రాజకీయ పార్టీల నాయకులు ఆటో, ట్రాక్టర్‌లల్లో అపరిమితంగా ప్రజలను ఎక్కించి ప్రచార సభలకు తరలిస్తున్నారని అన్నారు. ట్రాక్టర్ మనుషులు ప్రయాణించే వాహనం కాకపోయినా యాభై మందికి తక్కువ కాంకుడా జనాన్ని ఎక్కిస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో వ్యవసాయ పనులకు పోకుండా కూలీలను బలవంతంగా ఆ కూలి డబ్బులు మేమిస్తామంటూ వృద్ధుల్ని, పదేండ్ల వయసున్న పిల్లల్ని సైతం వదలకుండా బలవంతంగా ప్రచార సభలకు తరలిస్తున్న వైనం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ప్రచార సభ సందర్భంగా సుమారు యాభై మంది ప్రయాణిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు చనిపోడం, పులువురు



గాయపడడం జరగిందని గుర్తు చేశారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన ఒక్కొరికి యాభై లక్షలు, గాయపడిన వారికి పది లక్షల చొప్పున భారాస పార్టీ నగదు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. వాహనాల్లో పరిమితికి మించి జనాలను ఎక్కించకుండా, ఎన్నికల నిబంధనావళిని కఠినంగా అమలు చేయాలని పోలీస్, ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

మునగాల మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కార్యాలయంలో గులాబి కండువా కప్పుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై 50కుటుంబాలు మల్లన్న సమక్షంలో చేరారు. ఆదివారం జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ మల్లన్న గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ఆగడాలను అరికట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు. గ్రామాలకు శ్రీరామ్ సాగర్ నీటి ద్వారా సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ పార్టీలకు రాజీనామ చేసి శనివారం టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నర్సింహులగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల మీరా, కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్, సర్పంచ్



కొప్పు ప్రమీల, మంగయ్య, కోటేష్, ఉపేంద్ర, బాబు, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలి

## -ఎమ్మార్వో శంషుద్దీన్

**చింతపల్లి ప్రభాతవార్త:**



మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ఎన్నికలు సజావుగా నిర్వహించ గలమని చింతపల్లి మండల ఎమ్మార్వో, ఏఈఆర్ఓ శంషుద్దీన్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎన్నికల ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్లకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎస్ఐ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహనపై మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి పోలింగ్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల నిర్వహణపై ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనీలు ఎన్నికల నిర్వహణపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగ కుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్, ప్రక్రియలో చిన్న చిన్న పొరపాట్లకు కూడా తావులేకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని ఎమ్మార్వో కోరారు. దివ్యాంగులు, వృద్ధులు ఓటు వేసేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, బిఎల్ఓలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## తాలు తూర్పాల పట్టాలి- డిఆర్‌డిఓ

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలు కేం ద్రాలకు వచ్చే రైతులు తాలు ఉన్న ధాన్యాన్ని తప్పకుండా తుర్పాల పట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కేవలం ఎఫ్ఏక్యూ ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని కమిటీ వారికి సూచించారు డిఆర్‌డిఓ అధికారి. శనివారం మండలంలోని జువ్విగూడెం పిపిసి సెంటర్‌ను ఆమె సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఏపిఎం డి.మైసేశ్వరరావు, సిసి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

వచ్చే నెల నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంగనలు చోటు చేసుకోకుండా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు తెలిపారు. శనివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నార్కట్‌పల్లి, యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు, అమ్మనబోలు గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఏ గ్రామంలో కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా, డబ్బు, మద్యం వంటివాటితో ఓటర్లను ప్రలోభపెట్టడానికి చూసినా, ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు , రెచ్చగొట్టే పనులు చేయకూడదని అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన మండల ప్రజలకు తెలిపారు.






# చింతపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**చింతపల్లి ప్రభాతవార్త:**



చింతపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలిందని చెప్పవచ్చు దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ప్రాంతంలో చూసిన పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనావత్ బాలునాయక్‌కు అధిష్టానం టికెట్ కేటాయించడంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌పై అసమ్మతి వున్నా నాయకులందరు కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు మొదలైంది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్‌కు అధిష్టానం టికెట్ కేటాయించకపోవడంతో పోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అనుచరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చింతపల్లి మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు మొదలైందని చెప్పవచుచ. కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, కుర్మేడు వార్డు మెంబర్లుతో పాటు వివిధ గ్రామాలలోని దేవేందర్ నాయక్ అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీలో చేరడం మండలంలో బిఆర్ఎస్‌కు పెద్ద దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు ప్రజలు అంటున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని చెర్వుగట్టు సబ్ స్టేషన్ నుండి కొత్త 11 కేవి ఫీడర్ , నార్కట్‌పల్లిలో 33 కేవి ఫీడర్‌లో చెర్వుగట్టు సబ్ స్టేషన్‌కు ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుంది కావున చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం, షేరుబావిగూడెం, కొండపాక గూడెం గ్రామాల వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ రావు తెలిపారు.

## ఘనంగా వేణుగోపాలుని మాసకళ్యాణోత్సవం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ క్షేత్రంలో పౌర్ణమి సందర్భంగా స్వయంభూ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారి మాసకళ్యాణోత్సవం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అర్చకులు కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి గ్రహణం సంభవించనుండడంతో కళ్యాణము తర్వాత ఆలయమును మూసివేశారు. ఆదివారం ఉదయం తిరిగి భక్తుల దర్శనాలకు తెరవబడుతుందని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయినాధుని ఆశీస్సులతో సమరానికి సిద్ధం





**-నేనావత్ బాలు నాయక్**

చింతపల్లి ప్రభాతవార్త:

దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనావత్ బాలు నాయక్‌కు అధిష్టానం టికెట్ కేటాయించడంతో టికెట్ దక్కించుకొని మొదటిసారి నియోజకవర్గానికి బయలుదేరి వెళ్తున్న బాలు నాయక్‌ను చింతపల్లి మండలంలో ఆనందోస్తావాలా నడుమ కార్యకర్తలు, నాయకులు ఆయనను ఘజ మాలతో సత్కరించి వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి, ఘన స్వాగతం పలికారు. యువకులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున వారిని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్, గోడకొండ, కుర్మేడ్, వింజమూర్, చింతపల్లి, నసర్లపల్లి, తీదేడు, గ్రామాల కూడలిలలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ బాలు నాయక్ విజయాన్ని ఆకాంక్షిస్తూ దేవరకొండ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చింతపల్లి శ్రీ సాయి సన్నిది దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయి నాధుడి ఆశీస్సులతో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి విజయం ఖాయమన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రజల సంక్షేమానికి మారు పేరు అంటే కాంగ్రెస్ పార్టీనే అని పిలుపునిచ్చారు. ఈసారి ప్రజలు చూపు కాంగ్రెస్ పార్టీపైనే ఉందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనకు అంతం చేసేందుకు అన్ని విధాల సిద్ధమయ్యారని, ఇక బీఆర్ఎస్ నాయకులు ఎన్ని పాచికలు వేసిన ఫలితం శూన్యమేనన్నారు. ప్రచారానికి వ్యవధి తక్కువగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీని విజయంతిరాలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం, కొండూరు పవన్ కుమార్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పీసీసీ సభ్యులు జాలే నరసింహారెడ్డి, దొంతం సంజీవరెడ్డి, ఊరే లక్ష్మణ్, అంగిరేకుల గోవర్ధన్, దొంతం వెంకట నరసింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి హరినాయక్, లింగంపల్లి వెంకటయ్య, ఉపసర్పంచ్ సలీం, కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, గోవింద్ రవికుమార్, గోవింద్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి స్వాగతం పలికిన చెరుకు

కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఢిల్లీలో ఎఐసిసి నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరి, మునుగోడు కా ంగ్రెస్‌పార్టీ టిక్కెట్‌ను పొందిన భువనగిరి మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శనివారం హైద్రాబాద్‌లో పట్టణ కా ంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజగోపాల్‌రెడ్డిని కలిసిన వారిలో డిసిసి జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్, ముద్దం మణి, ఐతగోని నర్సింహ,చెరుకు అశోక్ తదితరులు ఉన్నారు.

## మృతునికి కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ చేయూత

కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలకేంద్రంలో అంబేద్కర్‌నగర్‌కు చెందిన పేర్ల సాలయ్య మృతిచెందడంతో శనివారం మృతదేహాన్ని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి పెద్ది బాలనర్సింహగౌడ్ సందర్శించి నివాళులర్పించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ కార్య క్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, బిఆర్ఎస్ మండలశాఖ ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, సీనియర్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, రాచకొండ యాదయ్యగౌడ్, శ్రీపాదర రామకృష్ణ, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు, నాయకులు యర్కల శ్రీనివాస్‌గౌడ్,అంతటి రామకృష్ణ,చిక్కుల్ల లింగస్వామి, పల్స సందీప్, గట్టిగొర్ల మధు, బొల్లెద్దు నర్సింహ, మధు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతేనే తెలంగాణ బాగుపడుతుంది

**-ఏఐఎస్ఎఫ్ నాయకులు**

చింతపల్లి ప్రభాతవార్త:



విద్యార్థులు యువత పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేసి బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని, బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతేనే తెలంగాణ బాగుపడుతుందని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో కామ్రేడ్ ఎర్ర రవి 9వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ పాల్గొని ఎర్ర రవి స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కామ్రేడ్ ఎర్ర రవి మండలంలో విద్యార్థులు సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నిరంతరం తలలో నాలుకలాగా పోరాటం చేశాడని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థి, యువతకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని కలలుగని పోరాటం నిర్వహించి విద్యార్థులు తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే పది సంవత్సరాలు పరిపాలించిన చంద్రశేఖర రావు విద్యార్థులను, యువతను నిర్లక్ష్యం చేశాడని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేశాడని విమర్శించారు. అందుకే తెలంగాణ విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేసి బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు, యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని, బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతేనే తెలంగాణ బాగుపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఒట్టికోటి శ్రీకాంత్, ఎర్ర చిన్న, సురేష్, నరేష్, మహేష్, అశోక్, వినోద్, సైదులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**– కల్మల్‌చెర్వులో ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

గరిడేపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఎంపి ఉత్తమ్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలని కాం గ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతరాంరెడ్డి అన్నారు. మండలంలోని కల్మల్‌చెర్వులో శనివారం కాంగ్రెస్‌పార్టీ ఆద ్వర్యంలో ర్యాలి నిర్వహించి ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలోని ఎలక్షన్ కమిషన్‌కి తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3వతేది కంటె ముందుగా 2వతేది వరకు కల్యాణలక్ష్మి, రై తుబంధు, దళితబంధు ఇవ్వాలని పిర్యాదు చేస్తే దానిని వక్రీకరించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎంపి ఉత్తమ్‌పై తప్పుడు ప్రచారాలు చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెలే ్య ఒక సైకోలా వ్యవహరిస్తున్నారని, ఆరాచకవాదని ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఘర్షణ వాతావరణం సృష్టించాలని చూస్తు న్నారని ఆయన ఆరోపించారు. అనంతరం సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో కల్మల్‌చెర్వు గ్రామ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, సర్పంచు మూలగుండ్ల విజయ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణప్రసాద్, వార్డు సభ్యులు ప్రేమ్‌కుమార్, రమణ, నగేష్, అనిల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నట్టె నర్సింహరావు, బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణరెడ్డి, ఆదిరెడ్డి, సిపిఎం నాయకులు మూలగు ండ్ల సుధాకర్‌రెడ్డి, మాజి ఎంపిటిసి మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## దార బిక్షం తల్లి మృతికి పలువురి నివాళులు

కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని కురుమర్తికి చెందిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు దార బిక్షం మాతృమూర్తి మృతి చెందడంతో పలువురు నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దార బిక్షం కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, నాయకులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు యాదగిరి, కొంపెల్లి యాదయ్యగౌడ్, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, గట్టిగొర్ల సత్తయ్య, కాపుగంటి గోపి, గోశిక అంజన్‌కుమార్, ఊట్కూరి శ్రీను, పొడిచేటి శ్రీకాంత్, కోమటి దశరథ, మేడి నాగరాజు తదితరులు ఉన్నారు.

## పద్మశాలి నూతన అధ్యక్షుడుగా భిక్షమయ్య

చండూరు,28అక్టోబర్,ప్రభాతవార్త:

చండూరు పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడుగా పట్టణ కేంద్రానికి చెందిన గుర్రం భిక్షమయ్య ఎన్నికయ్యారు. శనివారం చండూరులో జరిగిన పద్మశాలి సంఘం సమావేశంలో సంఘం సభ్యులు ఆయనను అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా పులిపాటి ప్రసన్న, ఉపాధ్యక్షులుగా జూలూరి ఆంజనేయులు,ప్రధాన కార్య దర్శిగా గంజి శ్రీనివాసులు,సహాయ కార్యదర్శిగా కర్నాటి మార్కండేయ, చెరుపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శిగా చిట్టిప్రోలు వెంకటేశం, కోశాది కారిగా చిలుకూరి రాంమూర్తితో పాటు 11మంది కార్యవర్గ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుర్రం భిక్ష మయ్య మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గడప గడపకు కాంగ్రెస్

# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం





జోకురి రమేష్, బద్దం సుధీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి

తిప్పర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని మండలంలోని పజ్జూరు గ్రామంలో కార్యకర్తలతో కలిసి మండల కాంగ్రెస్ బృందం ఇంటింటి ప్రచారంలో ఓటర్లను ఈసారి కాంగ్రెస్ పార్టీని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. తిప్పర్తి మండలంలో పజ్జూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా తిప్పర్తి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ మండల సీనియర్ నాయకులు పాదూరి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీ పథకాలను ప్రజలకు వివరిస్తూ,నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలోనే గడప గడపకు ప్రచారంలో భాగంగా గ్రామస్తులు కార్యకర్తలతో కలిసి కోమటిరెడ్డి పాటలతో నృత్యం చేసుకుంటూ ప్రచారం కొనసాగింది. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్ళుగా టిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు సంక్షేమ పథకాలు దూరమయ్యారు. పథకాలన్నీ పార్టీ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చి అర్హులైన పేదలకు అన్యాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదల బతుకులు మారుతాయి. రైతులు పేద ప్రజల నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నిండాలంటే మనమంతా కష్టపడి కాంగ్రెస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. గడిచిన ఐదు సంవత్సరాలలో మనకు ఎమ్మెల్యే లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాం ఐదు సంవత్సరాలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా లేని లోటు స్పష్టంగా కనిపించింది. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్త నాయకునికి గుర్తింపు ఉంటుంది. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాది ఈవిషయంలో మీకు హామీ ఇస్తున్నామన్నారు. నవంబర్ 30నజరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించు కుందాం. కార్యక్రమంలో మండల నాయకులు కోన వెంకన్న, సతీష్‌రెడ్డి, గూడూరు వెంకట్‌రెడ్డి, బొల్లెద్దు అంబేద్కర్,ఆదిమూలం ప్రశాంత్, సురేష్, దొంతినేని నాగేశ్వర్‌రావు, మాతంగి శోభన్, జంజరాల సైదులు, శ్రీనివాస్, జంజిరాల వెంకటమ్మ, రేణుక, పల్లె ధనమ్మ, పద్మ నాగరాజు, లక్ష్మణ్, వెంకన్న, లింగయ్య, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపిలను ఓడించండి - సిపిఎం

గరిడేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

అవకాశవాద బిఆర్ఎస్, మతోన్మాద బిజెపిలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో సిపిఎం ప్రాంతీయ జనరల్‌బాడీ సమావేశం జరిగిది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ధరల నియంత్రణలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. 2014లో గ్యాస్ సిలిండర్ ధర 500ఉండగా నేడు 1200రూపాయలయ్యిందన్నారు. గత తొమ్మిదన్నర ఏండ్లగా రేషన్‌కార్డు ఇవ్వలేదని, నిరు ద్యోగ సమస్యను పరిష్కరించలేదని, హఠాత్తుగా కేవలం 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తాననటం హాస్యాస్పదంగా ఉందన్నారు. డబుల్ బెడ్ రూంలు ఇస్తామని చెప్పి గ్రామాల్లో ఇటుకపెళ్ల కూడ పెట్టలేదని అలాంటిది నేడు ఎన్నికల్లో ఓట్లకోసం సన్నబియ్యం ఇస్తాం అని చెబితే ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. దళితబంధు, మైనా ర్టీ బంధు, బిసి బంధు పేరుతో మోసం చేస్తున్న ఈప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఎవరైనా అవినీతికి పాల్పడి తే నాకు చెప్పండి అంటు టోల్‌ఫ్రీ నెంబర్ ఇచ్చి రెండునెలల అనంతరం ఆనంబర్ పనిచేయలేదన్నారు. రా ష్ట్రంలో ఎక్కడ చూసిన అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. మూడెకరాల భూమి ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి వాటి ఊసేలేకుండా కాలం వెల్లబుచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీలు



అమలుచేయకుండా ఇప్పుడు మహిళలకు 3వేలు, పింఛన్లు 4వేలు ఇస్తానని మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కెసిఆర్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకే తానులోని రెండు ముక్కలని ఈరెండు పార్టీలను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టే సమయం ఆసన్నమైందన్నారు. సంక్షేమ పథకాలు కమీషన్లు ఇచ్చేవారికి,మధ్య దళారీలకే వస్తున్నాయని నిజమైన లబ్ధిదారులకు అందటంలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈరెండు పార్టీలను చిత్తుగా ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడలని ఆయన కోరారు. పందిరి వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం నాయకులు రేవూరి హుస్సేన్, మంగమ్మ, సుమలత, సరోజనమ్మ, హుస్సేన్, వెంకన్న, లక్ష్మమ్మ, బిక్షం, వీరస్వామి, ఉపేందర్, రాములమ్మ, బాలకృష్ణ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంను కోరుకుంటున్న ప్రజలు : గూడూరు

బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంను దేశ ప్రజలు కోరుకుంటున్నారని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్శి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం నారాయణరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి కండువాలు వేసి స్వాగతం పలికారు. చేరిన వారిలో శ్రీనివాస్, మహేష్, నర్సింహా, యాదగిరి, పోచయ్య, బుచ్చిరెడ్డి, రమేష్, నర్సింహారెడ్డి, మైసయ్య, బన్నీ, పవన్, ప్రవీణ్, చంద్, శ్రీకాంత్, నర్సింహారెడ్డి, బులక్ష్మి, సుజాత, బాలమణి, నీలమ్మ, పద్మ, అనిత, చంద్రమ్మ, మంజుల, కమలమ్మ, కవిత, మంజుల, విజయ, కిషోర్, నర్సింహా, శివ శంకర్, డి.నర్సింహా తదితరులున్నారు.



# నల్లగొండ వార్త

## మాజీ జడ్పీటిసి మాద యాదగిరికి పలువురి పరామర్శ

కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతూ నల్లగొండలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కట్టంగూర్ మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరిని శనివారం పలువురు పరా మర్శించారు. ఈసందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పరామర్శించి యాదగిరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## నిరుపేద కుటుంబానికి బాలుగౌడ్ ఆర్థిక సహాయం

కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన చెరుకు లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పట్టణశాఖ ఇన్‌చార్జి పెద్ది బాలనర్సింహగౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని తక్షణ సహాయంగా రూ.ఐదువేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, బిఆర్ఎస్ మండలశాఖ ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, సీనియర్ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, శ్రీపాదర రామకృష్ణ, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, పొడిచేటి సైదులు, నాయకులు యర్కల శ్రీనివాస్‌గౌడ్,అంతటి రామకృష్ణ,చిక్కుల్ల లింగస్వామి, పల్స సందీప్, గట్టిగొర్ల మధు, బొల్లెద్దు నర్సింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

## సాలయ్య మృతికి దైద రవీందర్ సంతాపం

కట్టంగూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పేర్ల సాలయ్య అకాలమరణం చెందడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొండ శంకర్‌గౌడ్, మునుగోటి వెంకన్న, ఊట్కూరి శ్రీను, ఇంద్రకంటి గణేష్, రవి, స్వామి, శివకుమార్, మేడి విజయ్, నల్ల గొండ గిరి, ఊట్కూరి మురళి, పిల్లి గణేష్, మేడి బలరాములు, ఊట్కూరి సాలయ్య, ఎం.డి.యూసూఫ్, రాజశేఖర్, సతీష్, నక్షత్ పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టంగట్టండి





నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాలరూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిందని, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందని నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో శనివారం స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ మేనిఫెస్టో, అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉండేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలన్నీ అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. తనను మరోసారి ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఆయనకు ఎంపీటీసీ ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డితో పాటు పలువురు మహిళలు బొట్టుపెట్టి హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆగ్రామ సర్పంచ్ మర్రి జలేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ముద్దసాని నీతావెంకటరమణారెడ్డి, ఆపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య,కల్లూరి మల్లారెడ్డి, పిట్టంపల్లి సర్పంచి ఈసం బాబు, వెలిమినేడు 2 ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, కొలను వెంకటేష్ గౌడ్, సుంకరి యాదగిరిగౌడ్, చింతకింది తిరుమలయ్య,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొలను సతీష్‌గౌడ్,బాలగోని రాజుగౌడ్, పొట్లపల్లి చిన్న స్వామి,తుమ్మల నాగరాజు రెడ్డి, చింతకింది వెంకటేష్, బొంతల రామకృష్ణారెడ్డి, ఆరూరి శ్రీశైలం, కందాటి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో వీరేశాన్ని గెలిపించాలని కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం

**నకిరేకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యునిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వేముల వీరేశం చెయ్యి గుర్తుకుఅమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నకిరేకల్ పట్టణంలోని 4,13 వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 6 పథకాల గ్యారెంటీ కార్డును ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, గోగికార్ పరమేష్, పోతుల రాములు,బండపల్లి శ్రీనివాస్, చెంచల యాదగిరి, తిరందాస్ వీరయ్య, కొడిమల రామకృష్ణ,పోతుల యాదగిరి,యల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,లతీఫ్, సుజాత,వంగూరి వెంకన్న, శివరాం,పులిపాటి శ్రీనివాస్,యాదయ్య,సుధాకర్, ప్రవీణ్,ఓ.వెంకన్న, మల్లేశం,చిరంజీవి,రమేష్, సుచరిత,గఫూర్, చందర్, సైదులు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన మండల నాయకులు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



ప్రజా సేవే కానీ పార్టీలకు పదవుల కు ఎన్నడూ ఆశపడదని ప్రజలకు సేవలందించడానికి 100 అడుగులైనా వెనక్కి తగ్గడానికి వెనుకాడనని అంటూ తిరిగి సొంతగూడైన కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం ఉదయం శంషాబాదుకు చేరగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య శాలువాతో ఘన స్వాగతం పలికారు. కోమటిరెడ్డి సోదరుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజగోపాల్‌రెడ్డికి స్వాగతం పలికిన వారిలో యల్లారెడ్డి గూడెం సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, చౌడంపల్లి ఉపసర్పంచ్ దామెర ఉదయ్, ఔరవాణి ఉపసర్పంచ్ జక్కలి పరమేష్, నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, సంద్యాల మధుసూధన్ రెడ్డి, మేడి నవీన్ కుమార్, రేగట్టె సతీష్, మాదగోని గోపాల్, అంతటి స్వామి, బొప్పాని జాని, బింగి సాయి రామ్ పాల్గొన్నారు.

## కమణీయం శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణం

**చిట్యాలరూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అక్కేనేపల్లి భీష్మాచారి ఆధ్వర్యంలో ఉదయం నుండే ఆలయంలో నిత్య పూజలతో పాటు సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. దేవాలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు వస్తున్నట్లు సమర్పించారు. అనంతరం వేదపండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి వడిబియ్యం పోసి వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి దంపతులు స్వామి వారితో పాటు రుక్మిణి, సత్యభామలకు వెండి కిరీటాలు బహుకరించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బెల్లి సైదులుయాదవ్ భక్తులకోసం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు గుత్తా శ్రీధర్‌రెడ్డి, లెంకల శ్రీనివాస్‌రెడ్డి, బెల్లి వెంకన్న, దాసోజు వినయ్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## అభివృద్ధిని చూసి గెలిపించాలి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల', అక్టోబర్ 28, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. శనివారం చిట్యాల మున్సిపాలిటీలో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్‌లో నిర్వహించిన సభలో మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల సహకారంతో అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.

## ఎన్నికల ప్రచార సామాగ్రి పంపిణీ


**చిట్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గుర్తుకు సంబంధించిన ఎన్నికల ప్రచార సామాగ్రిని మండలంలోని వివిధ గ్రామాల పార్టీ బాధ్యులకు అందజేశారు. వాల్ పోస్టర్స్, కరపత్రాలు, కండువాలు, జెండాలను, బైక్ స్టికర్స్ లను మండలం గ్రామశాఖ అధ్యక్షులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పార్టీ నాయకులు అద్దెల లింగారెడ్డి, కొండకింది వెంకట్‌రెడ్డి, ఉయ్యాల శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం

**చండూరు,28అక్టోబర్,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటి పరిధిలోని మార్కండేయ స్వామి దేవాలయంలో జరిగినటువంటి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించి పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని చండూరు పద్మశాలి కుల బంధువులందరూ ఏక గ్రీవంగా ఆమోదించి అభినందించారు. గౌరవాధ్యక్షులుగా పున్న భిక్షమయ్య, అధ్య క్షులు కోడి గిరిబాబు,ఉపాధ్యక్షులు రాపోలు లక్ష్మయ్య, పగిడిమర్రి కేశవులు, ప్రధాన కార్యదర్శి రాపోలు సత్యనారాయణ, సహాయ కార్య దర్శులు పులిపాటి గోపయ్య, రాపోలు వెంకటేశం, కోశాధికారి ఐటిపాముల రాజలింగం,కార్యవర్గ సభ్యులు తిరందాసు దామోదర్, జూలూరు వెంకటేశం, పున్న వెంకటేశం, చెరిపెల్లి శ్రీనివాసులు,రాపోలు జగదీష్ యేశాల వీరేశంలు ఎన్నికయ్యారు.

# స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : స్నేహ పూర్వక వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని భువనగిరి అదనపు డిసిపి రవికుమార్ అన్నారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లి చౌరస్తా, చిన్నకొండూరు చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా సివిల్, సిఐఎస్ఎఫ్ ఫోర్స్ పోలీసులతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌ను చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్యతో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన స్నేహపూర్వక వాతావరణంలో కలిసి మెలిసి ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ సంర్భంగా పోలీసు అధికారులు ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై ప్రజా విశ్వాసాన్ని పెంపొందించేలా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య, ఇతర పోలీసు



అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వై.నాగిరెడ్డి



మోటకొండూర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వై.నాగిరెడ్డి అన్నారు. శనివారం మోటకొండూర్ మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని, మాట్లాడుతూ.. ఐకేపీ సెంటర్ ద్వారా మండల పరిధిలోని దిలావర్ పూర్, చామాపూర్, కదిరేణిగూడెం తదితర గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. దళారులను నమ్మి తక్కువ ధరకు వరి ధాన్యం అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సునీల్ రెడ్డి, ఎంపీడీఓ వీరాస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, సిసి మల్లేష్, సంతోష, పంచాయతీ కార్యదర్శి కోటేష్, ఏఈఓ రమేష్, సీసా జానమ్మ, దండు చంద్రమ్మ, రచ్చ విజయలక్ష్మి, చొప్పరి జ్యోతి, దండు సత్యలక్ష్మి, విజయ, సులోచన, ఇంద్ర, పచ్చిమట్ల మాధవి, పచ్చిమట్ల కవిత, లలిత, లత, మౌనిక, కవిత, సంఘ బంధ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.


# గొర్రెల మంద పైకి దూసుకెళ్ళిన టిప్పర్ గొర్రెలు మృతి



నాగార్జునసాగర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : గొర్రెల మంద పైకి అకస్మాత్తుగా టిప్పర్ దూసుకు రావడంతో సుమారు 100 గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఆంధ్రప్రాంతం నుండి నల్లగొండ వైపుకు గొర్రెలను తీసుకొని వెళ్తుండగా దయ్యాల గండి వద్ద మార్కాపురం వెళుతున్న బస్సు గొర్రెలను చూసి ఆపారు. గొర్రెల వెనుక కారు, అంబులెన్స్ ఆగి ఉన్నాయి. ఈ క్రమంలో పెద్ద టిప్పర్ సాగర్ నుండి హైదరాబాద్ మార్గంలో వేగంగా దూసుకొని రావడంతో అదుపుతప్పిన టిప్పర్ అంబులెన్స్,కారును ఢీకొట్టి గొర్రెల మందపై దూసుకెళ్ళి బీభత్సం సృష్టించి బసునను ఢీ కొట్టి ఆగింది. ఈ సంఘటన చూస్తున్న ప్రయాణికులు గొర్రెలు అరుపులు మృతి చెందిన గొర్రెలను చూసి పలువురు కంటతడి పెట్టారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. గొర్ల కాపరులు రాములు మాట్లాడు తూ గొర్రెలు మృతి చెందడం చాలా బాధాకరమని మాకు చాలా నష్టం జరిగింది.కావున ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ సంఘటన జరిగిన సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయాన్ని పునరుద్ధరించి గొర్రెల కాపరులతోమాట్లాడి వివరాలు తెలుసుకొనికేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు శిక్షణ



భువనగిరి ప్రభాతవార్త: శనివారం కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐటీ అప్లికేషన్స్, ఎన్ కోర్ యాప్ ద్వారా నామినేషన్స్, స్క్రూటినీ, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ తదితర సాఫ్ట్ వేర్ అప్లికేషన్స్, యాప్‌లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి మాస్టర్ శిక్షకులు సయ్యద్ నసీర్ జమీల్ తదితరులు నామినేషన్లు, నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు, వివిధ అనుమతుల మంజూరు, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, సువిధ, ఎన్ కోర్ యాప్, ఓట్ల లెక్కింపు విధానంపై వివరిస్తూ, సందేహాలను నివృత్తి చేస్తూ, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, 97 ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, 94 భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు వద్దంటూ ఫిర్యాదులు చేస్తారా

- పేదలంటే ఎందుకంత కడుపు మంట
- దగాకోరు కాంగ్రెస్‌ను పాతరేద్దాం
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి



గుండాల ప్రభాతవార్త : 60 ఏండ్లు పాలించి ఆలేరు నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా కాంగ్రెస్ మార్చిందని, నేడు ఆరు గ్యారెంటీలంటూ గ్యారెంటీ లేని హామీలతో ప్రజలను మరోసారి దగా చేయాలని చూస్తున్నదని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. స్కాంలకు మారుపేరుగా నిలిచిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మితే అభివృద్ధి వెనక్కి వెళ్లిపోతుందని, దగాకోరు పార్టీని పాతరేసి ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వచ్చి ఘన స్వాగతం పలికారు. అంతకుముందు మండలంలోని బండ కొత్తపల్లి, వస్తా కొండూరు, పెద్దపడిశాల, తుర్కలశాపురం, వంగాల, అంబాల, పాచిల్ల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని, బీఆర్ఎస్ గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం సందర్శించి ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని సూచించారు. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఎన్నికల్లో ఎవరు ఏ బాధ్యతలు చేపట్టాలో ముందుగానే ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త గెలుస్తామనే విశ్వాసం ఉండాలే కానీ, అతి విశ్వాసం ఉండొద్దన్నారు. అతివిశ్వాసంతో నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రతి కార్యకర్త ఇక కథానాయకుడు కావాలన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పిటిసి గోల్కొండ లక్ష్మీరాములు, మండ పార్టీ అధ్యక్షులు ఎండి.ఖలీల్, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, ప్రముఖ న్యాయవాది ఎం.ఎ రహీం, సింగిల్ విండో వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, సర్పంచ్‌లు గోపాల్ దాస్, బిక్షమమ్మ, పిట్టల హేమలత, జక్కుల బిక్షమయ్య, యాసభాసిరెడ్డి, పందుల రేఖతోపాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ కక్కిరేణి బొందయ్యకు సన్మానం

**చిట్యాలరూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని సుంకెనపల్లిలోని శ్రీవినాయక డ్రైవర్ అసోసియేషన్ కమిటీ భవనం పైన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు తొలగింపజేయించి, సమస్యను పరిష్కరించినందుకు గానూ ఆగ్రామ సర్పంచ్ కక్కిరేణి బొందయ్యను శనివారం ఆ యూనియన్ అధ్యక్షుడు బాతరాజు మల్లేశం, కార్యదర్శి బల్గూరి వెంకటేశం, యువకులు శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.



# భువనగిరి నియోజకవర్గ బూత్, ఆపై స్థాయి ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం



వలిగొండ ప్రభాతవార్త: శనివారం భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ భువనగిరి నియోజకవర్గ బూత్, ఆపై స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాజీ బీజేపీ అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ఇంచార్జి సోము వీర్రాజు, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పార్లమెంటు ఇంచార్జీ మధుకర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పివి శ్యామ్ సుందర్, భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలోనీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని, శక్తి కేంద్ర ఇంఛార్జిలకు, బూత్ అధ్యక్షులకు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెయ్యాల్సిన పనుల గురించి వారికి దిశ నిర్దేశం చేశారు. భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డిని గెలిపించెందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చెయ్యాలని, నీళ్ళు నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల పేరుతో నిధులు మింగేశాడని, ఉద్యోగాలు భర్తీ చెయ్యకుండా తన కుటుంబ సభ్యులకు రాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారే తప్పా చేసిందేమీ లేదని, రాష్ట్రంలో అమలవుతున్న ప్రతీ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గ్రౌండ్ లెవెల్‌లో పని చేసి భువనగిరి ఖిల్లా మీద బీజేపీ జెండా ఎగురవెయ్యాలని, ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై పని చేయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని వారు అన్నారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినాయకత్వం తనకు భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వేదికపై ఉన్న, వేదిక ముందు ఉన్న ప్రతి ఒక్క బీజేపీ నాయకునికి, కార్యకర్త తన గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని, ప్రతి ఒక్క కార్యకర్త తానే ఎమ్మెల్యే అభ్యర్థినని అనుకొని బీజేపీ పార్టీ గెలుపుకోసం చిత్త శుద్ధితో పనిచేసి భువనగిరిలో తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని, అదేవిధంగా రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తాను నియోజకవర్గంలోని ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తకు అన్ని విధాల అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, కర్నాటి ధనుంజయ్, సిఎన్ రెడ్డి, జాతీయ దళిత మోర్చ నాయకులు వేముల అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జనగ్ మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎలె చంద్రశేఖర్, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ బందారపు లింగస్వామి, అంసెబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బీజేవైఎం నాయకులు పట్నం కపిల్, వివిధ మండలాల అధ్యక్షులు జంగారెడ్డి, శేఖర్ గౌడ్, సుధాకర్ గౌడ్, చొక్కా రెడ్డి, సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, చందా మహేందర్ గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగరావు, జిల్లా కార్యదర్శి ఉపేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు కోళ్ల బిక్షపతి, దంతురి సత్తయ్య, బీజేవైఎం నాయకులు, రాష్ట్ర నాయకులు అంబటి తరుణ్ రెడ్డి, కౌన్సిలర్లు బలరాం, రాకేష్, సుమ వెంకటేష్, కవిత నర్సింహ చారి, విజయ్ కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లావణ్య, మాజీ కౌన్సిలర్ పంచెద్దుల బలరాం, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి.మహమూద్, జిల్లా, మండల స్థాయి నాయకులు, శక్తి కేంద్రఇన్చార్జీలు, బూతనఅధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచించి ఓటెవ్వండి

## - మోసపోతే గోసపడతాం

## - అవినీతి ప్రభుత్వాలను ఓడించాలి



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త :** చైతన్యవంతమైన తెలంగాణ ప్రజల్లాగా ఆలోచించి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని తెలంగాణ జాగో, ప్రజాస్వామ్య వేదిక నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, రిటైర్డ్ ప్రొఫెసర్లు వినాయకరెడ్డి, చలపతిరావులు అనా న్నరు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద ఓటర్ చైతన్యయాత్రలో భాగంగా బస్‌యాత్రను నిర్వహిస్తూ మాటా్లడుతూ తెలంగాణలో అవినీతి, బంధుప్రీతి తప్ప అభివృద్ధి లేదనే విషయం తెలుసుకోవాలన్నారు. మోసపూరితమాటలతో, పథకాలతో మూడవసారి అధికారంలోకి రావడానికి మోడీ, కెసిఆర్‌లు ప్రయతి న్నస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం,నిధులు, నీళ్లు, నియామకాలకోసం జరిగిన ఉద్యమం అని దాని ఫలితమే తెలంగాణ రాష్ట్టమైతే అభివృద్ధి ఫలాలు మాత్రం కార్పోరేట్ శక్తులకు దక్కాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో కెసిఆర్ ప్రభుత్వం రూ.18 లక్షల కోట్లు ఖర్చు చేసినా పేదలకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయలేకపోయిందని విమర్శించారు. రైతులకు గొప్ప పథకమని చెప్పుకుంటున్న రైతుబంధు పథకం కింద పేద రైతులకు ఇచ్చే సహాయం కన్నా సినీ హీరోలు, మంత్రులు, బడా భూస్వాములకు ఇచ్చే ఆర్థిక సహాయంగా మారిందని దుయ్యబట్టారు. కాళేశ్వరంతోపాటు తెలంగాణలో ప్రాజెక్టల నిర్మాణం పేరిట దోచుకున్న సొమ్ము కెసిఆర్ కుటుంబం, మంత్రులు దాచుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను అందరినీ రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఈ సభలో పలువురు ఇతర నాయకులుప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, నైనాల గోవర్ధన్, ఆల్తస్ జానయ్య, వక్కవంతుల కోటేశ్వరరావు, అంబటి నాగయ య్య, వేనేపల్లి పాండురంగారావు, బెల్లంకొండ హరి, నూకల చంద్రం, అజయ్, ఎడ్ల విజయ్, భిక్షంనాయక్ పాల్గొన్నారు.

# నెత్తురోడిన జాతీయ రహదారి

మొదటిపేజీ తరువాయి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాదు నుండి విజయవాడ వెళుతున్న టిఎస్09జడ్7629 బిహెచ్‌ఈఎల్ డిపో టిఎస్ఆర్‌టిసి బస్సు జాతీయరహదారి 65పై ఎ.పి.లింగోటం గ్రామ శివారులో తెల్లవారుఝామున రోడ్డుపైన ఆగిఉన్న టిఎస్07యుజి7929 నంబర్ గల లారీని వెనుకనుండి ఢీకొట్టింది.ఎటువంటి సిగ్నల్ లేకుండా రోడ్డుపై ఆపిఉన్న లారీ ఎంతో వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందగా బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది ప్రయాణీకులలో 8మంది గాయాలపాలయ్యారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానికుల సహాయంతో సమీపంలోని కామినేని అస్పత్రికి తరలించారు.రాత్రివేళ ఎటువంటి హెచ్చరికలు లేకుండా రోడ్డుపై వహనాలు నిలపడం ఎంతో ప్రమాదకరం అయినప్పటికీ లారీ డ్రైవర్ అజాగ్రత్త కారణంగా నారాయణ (బస్సు డ్రైబవర్) మృతి చెందడంతో పాటు బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది.8 మందికి ప్రయాణీకులు గాయాలపాలయ్యారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.





# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆనందం




**నార్కట్‌పల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఆనందం కలుగుతందని ఐఆర్ఎస్ ఇన్‌కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ అదితి గోయల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతాహీసేవా లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.సెప్టెంబర్ 1న ప్రారంభించిన ఈ కార్యక్రమానికి పెద్దల నుండి చిన్నవాళ్ళ వరకు ప్రతీ ఒక్కరినుండి మంచి స్పందన వస్తుందని ఆమె అన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై నిర్వహించిన వ్యాస రచన పోటలలో విజేతలకు భమమతులు అందజేశారు.ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇదే విషయాన్ని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించడంతో పాటు జీవితకాలం దీనిని ఆచరించే విధంగా తమ జీవితాలలో ఒక భాగంగా మలుచుకోవాలని ఆమె అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను విద్యార్థులతో కలిసి పరిశుభ్రం చేశారు.కార్యక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ డిప్యూటి కమిషనర్ సుధాకర్ నాయక్, ఎన్‌కమ్ ట్యాక్స్ అధికారి రాజ్ కుమార , ఆర్‌సిఓ శకీనా ,డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిడిఓ యాదగిరి,ఎంపిఓ సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె.బిల్కిష్ జహానీ , నార్కట్‌పల్లి పంచాయితీ కార్యదర్శి సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన రాజకీయాల కోసం పనిచేసే వ్యక్తిని

## పార్టీ మారుతున్నానంటూ తప్పుడు ప్రచారం

## కాంగ్రెస్‌పార్టీ నేత దైద రవీందర్



**నకిరేకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** నకిరేకల్ నియోజకవర్గంలో దైద రవీందర్ పార్టీ మారుతున్నారని కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, తాను దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన నకిరేకల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లోకి వచ్చినానని, 5 సంవత్సరాల నుండి కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కనుమరుగు అవుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తలను కాపాడుకుంటు పార్టీ కార్యక్రమాలు చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని, ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేయొచ్చు అనుకున్న సమయంలో కొత్తవారిని తీసుకొని వచ్చి కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించిన కూడా నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా మౌనంగా ఉంటూ పార్టీ లైన్‌లో పనిచేస్తున్నానని దైద రవీందర్ పేర్కొన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిన, అవమానించిన మౌనంగా భరిస్తూ కార్యకర్తలకు న్యాయం జరగాలని పోరాడుతూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నాని దైద రవీందర్ పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ ప్రజల మధ్యే ఉంటున్న నన్ను పార్టీ మారుతున్నారని కావాలనే బద్నాం చేయటం సిగ్గుచేటన్నారు.తాను ముందు కూడా కోమటిరెడ్డి బ్రదర్స్‌నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకోసం,పార్టీ జెండా మోసిన కార్యకర్తలకోసం పనిచేస్తానన్నారు. దైద రవీందర్ పార్టీ మారుతున్నారని ప్రచారం చేయటం కాదు దమ్ము ధైర్యం ఉంటే నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు.

# యువకులంతా బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

### -బిఆర్ఎస్‌లో 150మంది చేరిక
### -మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని బిఆర్ఎస్ యూత్ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యువకులు తమ ద్విచక్రవాహనాలపై స్థానిక రాజీవ్‌చౌక్ నుండి హనుమాన్‌పేట ప్లైఓవర్ మీదుగా బైపాస్ రోడ్డులోని వైదేహి వెంచర్‌లో గల బిఆర్ఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ పట్టణ యువజన ఉపాధ్యక్షుడు యర్రమళ్ల దినేష్ అధ్వర్యంలో 150మంది యువకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు యువకులకు గులాభీ కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులంతా సమన్వయంతో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మరోసారి రానున్నది సిఎం కెసిఆర్ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో రవికుమార్, తులసికుమార్, ఇంద్రాచారి, సాయి, మహేష్, , సన్ని,మహేందర్, ప్రభు, శోభన్, మణిలున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ,ఎండి మోసిన్‌అలీ,యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, కట్టా మల్లేష్‌గౌడ్, పాలుట్ల బాబయ్య, గొంగిరెడ్డి సైదిరెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, అశోక్, మెరుగు సంజయ్,ఇరుగు వెంకటయ్య, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, పేరాల కృపాకర్‌రావు, గౌరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల ఉపాధి, సంక్షేమం కోసం పోరాటం

### రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు



*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

కల్లు గీత కార్మిక సంఘం 66 ఏళ్ల ఉత్సవాలు, సాంస్కృతిక సంబరాలు శనివారం నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ టిఎన్ఆర్‌గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో గీత కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1957 అక్టోబర్ 19,20 తేదీల్లో మొదటి రాష్ట్ర మహాసభ ఉమ్మడి రాష్ట్రంలో నేటి తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలో జరిగిందన్నారు. కల్లుగీత కార్మికుల ఉపాధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నేడు సంఘం కృషి చేస్తుందన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి చౌగాని సీతారాములు మాట్లాడుతూ సంఘం నాయుకలు వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా పోరాడి సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు. గీతకార్మికులు భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వేముల కొండ పుల్లయ్య, గోపాల్, రాచకొండ వెంకట్‌గౌడ్, లింగస్వామి, బొడ్డు లక్ష్మి, కొప్పు అంజయ్య, ధనుంజయగౌడ్, బంగారయ్య, కానునూరి బసవయ్య, యాదగిరి, బుచ్చిరాములు, అంజయ్య, కృష్ణయ్య, బెల్లకొండ దుర్గయ్య, నర్సింగ్ సైదులు, యాదగిరి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుకాల్లో మోసలకు పాల్పడితే కఠిన చర్యలు



*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 28 ప్రభాతవార్త*

తుకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో రైస్‌మిల్లుల వేబ్రిడ్జిలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తనిఖీల్లో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్‌సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావు, తూనికల కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణలు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలో పలు రైస్‌మిల్లుల వేబ్రిడ్జిలను పౌరసరఫరాలశాఖ అధికారులతో కలిసి అకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసే సందర్భంలో మిల్లర్లు తూకాల్లో మోసాలు చేసినట్లు కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. తుకాల్లో అవకతవకలకు పాల్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. తనిఖీలు చేసిన తదుపరి డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్‌సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావులు విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడలో తనిఖీలు చేపట్టిన నాలుగు రైస్‌మిల్లులోని వే బ్రిడ్జిలలో ఎలాంటి తూకంలో తేడా రాలేదని తెలిపారు. రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిటి జావీద్, అర్ఐ సురేందర్‌సింగ్‌లున్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి అపూర్వరావు



*నిడమనూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

హాలియాలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భధ్రపరిచిన ఈవిఎంల భద్రతను జిల్లా ఎస్‌పి అపూర్వరావు పరిశీలించారు. అనంతరం నిడమనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్లు వేసేందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అమె వెంట తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, సిఐ గాంధీనాయక్, ఎస్ఐలు గోపాల్‌రావు, శోభన్‌బాబు, ఎన్నికల సిబ్బందిలున్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి



*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*

రానున్న ఎన్నికల్లో మిర్యాలగూడలో బిజెపి గెలుపుఖాయమని బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెద్దమాం భరత్ అన్నారు. శనివారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి రోజు రోజుకు పుంజుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను బిజెపి నాయకులు ఇంటింటికి వివరిస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పట్టణ ఉపాధ్యక్షుడు మోదాల అశోక్‌యాదవ్, కార్యదర్శి నవీన్‌కుమార్, నరేష్, నరేష్, సతీష్, సందీప్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*పెద్దవూర, అక్టోబర్ 28 (ప్రభాతవార్త:*



మండలంలోని సంగారం గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కర్నాటి లింగారెడ్డి, శంకర్‌నాయక్, టి.చం ద్రశేఖర్‌రెడ్డి, జి.వినయ్‌రెడ్డి, అలుగుబెల్లి ఉపేందర్‌రెడ్డి, వి.వెంకట్‌రెడ్డి, ఎ.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార ్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు హాలియాలో జరగబోయే సత్యవతి రాథోడ్ పర్యటనను విజయవంతం చేయాలి

*పెద్దవూర, అక్టోబర్ 28 (ప్రభాతవార్త:*



పెద్దవూర మండలం నుండి గిరిజన తండాల నుండి అత్యధిక సంఖ్యలో గిరిజనులు తరలిరావాలని పత్రిక ప్రకటనలో పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, పెద్దవూర మండల పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు హాలియాలో జరగబోయే సభకు అత్యధిక సంఖ్యలో గిరిజనులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బోయ నరేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ బషీర్, శ్రీకర్‌నాయక్, శివాజీనాయక్, రవినాయక్, రాజేష్‌నాయక్, బాలాజీనాయక్, శంకర్‌నాయక్, రాజు, చీనా నాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమర శంఖరావం బహిరంగ సభను విజయవంతం చేయాలి

*నాగారం 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో నిర్వహించే సిఎం కెసిఆర్ సమర శంఖరావం బహిరంగ సభను విజయవంతం చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహ్మారెడ్డి కోరారు. మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో శంఖారావం సభకు ప్రజలు అధిక సంఖ్యలో రావాలని కోరుతూ సభ పోస్టర్లు, కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిఎం కెసిఆర్ పాల్గొనే బహిరంగ సభకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పడశాల పెద్దలింగయ్య, చంద్రయ్య, అశోక్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# కోదాడ బీఆర్ఎస్ బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి



మునగాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ జిల్లాలో సుడిగాలి పర్యటన చేస్తూ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో భాగంగా ఈ నెల 29న ఆదివారం కోదాడ పట్టణంలోని కటకమ్మగూడెం రోడ్‌లో నేషనల్ హైవే బైపాస్ పక్కన మధ్యాహ్నం 12 గంటలకు కోదాడ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అధ్యక్షతన, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సుంకర అజయ్‌కుమార్, మండల అద్యక్షులు తొగరు రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆదివారం కోదాడ పట్టణంలో సభను మండలంలోని వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిగా ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు హాజరుకావాలని వారు తెలిపారు. హాజరయ్యే పార్టీ శ్రేణులు ఉదయం తొమ్మిదిన్నర గంటలకే తమ గ్రామాల నుండి బయలుదేరి 11 గంటలకెల్లా సభ ప్రాగణానికి చేరుకోవాలని వారు సూచించారు. బహిరంగ సభకు హాజరయ్యే మునగాల మండల పార్టీ శ్రేణులు వాహనాలను కటకమ్మగూడెం రోడ్డు వెంట ఉన్న వెంచర్ కాళీ స్థలంలో నిలుపుదల చేసేందుకు పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేసిందని, కావున మండలంలోని పార్టీ శ్రేణులంతా తమ వాహనాలని వెంచర్ ఖాళీ స్థలంలో నిలుపుదల చేసి బహిరంగ సభలో పాల్గొనాలని సూచించారు.

## బీఎస్పీలోకి చేరికలు

పెన్‌పహాడ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



మండలంలోని మెగ్యా తండాగ్రామపంచాయితీ ఆవాసం గంగ్లి తండకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్ సమక్షంలో శనివారం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వట్టే జానయ్య మాట్లాడుతూ బహుజనులంతా ఏకమై బహుజన రాజ్యాదికారం కోసం పాటుపడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలందరూ ఏకమై ఈ అగ్రకుల నాయకుల అరాచకాలు అణచివేయాలని, అందుకుగాను రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ చేరికలో మాలోతు వీరబద్ర మాలోతు పకీర, మాలోతు కురువ మాలోతు బికారి, నాగరాజు, హనుమంతు, సైదా, బాలు, శ్రీను, నరసింహా, సుమన్, శ్రీను, వినోద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా నేనావత్ బాలునాయక్

నేరేడుగుమ్ము 28 ప్రభాతవార్త

దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా బాలనాయక్ పేరును అధిష్టానం ప్రకటించింది. దీంతో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఆనందంలో మునిగిపోయారు. మాల్ నుండి దేవరకొండ వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువజన కాంగ్రెస్ నేతలు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ రేపటి నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరు కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానించాలని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మీ అందరికి తోడుగా ఉంటానని చెప్పారు. కొత్త పాత అందరిని నా గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగిపోయారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఒక సైనికుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు.

## బాలునాయక్‌కు స్వాగతం పలికిన ఎంపిపి

కొండమల్లేపల్లి 28 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. టికెట్ ప్రకటించిన అనంతరం మొదటిసారి హైదరాబాద్ నుండి దేవరకొండకు ర్యాలీగా బయలుదేరిన బాలునాయక్‌కు కొండమల్లేపల్లి శివారు నుండి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవరకొండ వరకు వందలాది బైక్‌లతో బాలునాయక్ వాహన శ్రేణిని అనుసరిస్తూ జై కాంగ్రెస్ జై బాలునాయక్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బీఆర్ఎస్‌లోకి మంత్రి సమక్షంలో జోరుగా చేరికలు

పెన్‌పహాడ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయనకు మద్దతుగా రోజురోజుకు బీజేపీ, కాంగ్రెస్ నుండి టీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. దీంతో గులాబీ పార్టీలో నయా జోష్ సంతరించుకుంది. స్వరాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా పెన్‌పహాడ్ మండలం దర్మాపురం గ్రామానికి చెందిన బీజేపీ గ్రామశాఖ అద్యక్షులు తాడూరి లింగయ్య, కాంగ్రెస్ 3వ వార్డు మెంబర్ పిట్టల రామకృష్ణ, యూత్ అద్యక్షులు చౌగాని సతీష్‌గౌడ్, చింతకాయల సతీస్, పిట్టల సురేస్, రాజశేకర్, నరేష్, అంజయ్య, వెంకటేస్, మండలంలోని బక్తలాపురంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచుకున్నారు. గులాబీ కండువా కప్పి మంత్రి జగదీస్‌రెడ్డి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బీసీని ముఖ్యమంత్రి చేస్తాననడం హాస్యాస్పదం

### బీసీ నేత ధనుంజయ నాయుడు

పెన్‌పహాడ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



తెలంగాణలో వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తానని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉన్నదని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిసి హక్కుల సాదన సమితి ముఖ్యనాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ ఇయ్యని పెట్టనోడు ఇంకో పోగు ఎత్తినట్టుగా ఉన్నదని, కేంద్రంలో బిసి ప్రధానమంత్రిగా ఉండి 10 సంవత్సరాలుగా కావస్తుందని బీసీలకు ఏమి ఒరగపెట్టారని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలు అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికి కేంద్ర ప్రబుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని, జనగణనలలో బీసీ కుల గణన చేపట్టాలని అన్నారు. ఆయన వెంట బీసీ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, రావుల సత్యం, చిలక రాజు శ్రీను అన్నారు.

## సూర్యాపేట వార్త

# ఆశీర్వాదానికి సిద్ధం

ఆలేరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త: నేడు ఆలేరు పట్టణ కేంద్రంలోని నిర్వహించే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ అన్ని హంగులతో ముస్తాబైందని ఆలేరు నియోజకవర్గం ఎలక్షన్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం రోజున సభ స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆరుట్ల సభ ప్రగాణం నామకరణం చేశామని, ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని గ్రామాల నుండి దాదాపు లక్ష మందితో ప్రజలు పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయనున్నారు. ఇచ్చే హామీల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజలు తండోపతండాలుగా ప్రజలు కేసీఆర్ మాటలు వినడం కోసం వచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పోరెడ్డి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేస్, కుండే సంపత్, మాజీ సర్పంచ్ దాసి సంతోస్, జింకల రామకృష్ణ, ఎస్కే మహమ్మద్, జింకల భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి, నోటుకు లోబడకుండ ఓటు వేయండి


మునగాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మధ్యానికి నోటుకు లొంగకుంఆ తమ యొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆద్వర్యంలో చేపట్టిన జాగో తెలంగాణ బస్సుయాత్ర శనివారం మునగాల మండల కేంద్రానికి చేరుకోగా స్తానిక ప్లై ఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిల్లం చర్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగేందర్‌రెడ్డి, తెలంగాణ జన సమితి నాయకులు ఉప్పలమట్టారెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షులు చింతకాయల నాగరాజు, కాసర్ల వెంకట్, పి. జాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మోతె, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రబుత్వం ఇచ్చిన హామీలు దళిత బందు, బీసీ బందు, గృహలక్ష్మి, రైతు రుణమాఫీ నవంబర్ రెండో తారీకు వరకు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ పేరుతో పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. మండలంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని పేర్కొన్నారు. వివిధ కారణాల వలన పార్టీ మారిన నాయకులు పార్టీలో చేరి సముచిత స్థానం పొందాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మధ్య దళారులపై చర్యలు తీసుకోవాలి

### సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల (ప్రభాతవార్త):

ఎలాంటి అనుమతులు లేకుండా ధాన్యం, పత్తి అక్రమ కాంటాలు వేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్ద పడిశాలలో జరిగిన సీపీఎం కార్యకర్తల సమావేశానికి హాజరైన మద్దెపురం రాజు మాట్లాడుతూ.. గుండాల మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని వేబ్రిడ్జిల వద్ద ప్రభుత్వ లైసెన్స్ లకేండా ధాన్యం కొనుగోలు చేస్తూ తరుగు పేరుతో బస్తాకు రెండు కిలోలు, మ్యాచర్ లేదని క్వింటాల్ ధర కేవలం రూ.1800లుగా నిర్ణయించి, కమీషన్ల ఖర్చుల పేరుతో కోతలు విధిస్తూ నగదు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుతన్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలస్యం కావటంతో పాటు మార్కెటింగ్, తూనికలు, వ్యవసాయ శాఖ సంబంధిత



అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం వల్ల నెల రోజులుగా దళారుల అక్రమాలు యధేచ్చగా కొనసాగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైన సంబంధిత శాఖల అధికారులు స్పందించి అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకొని మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నట్లయితే జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయునట్లు తెలిపాడు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్, మల్లెబోయిన బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య పాల్గొన్నారు.

## తండ్రి గెలుపుకై కూతురు ప్రచారం

భువనగిరి (ప్రభాతవార్త):

భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తన తండ్రి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కూతురు మనవితారెడ్డి పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శనివారం 19, 21, 24 వార్డులలో పార్టీ నాయకులు కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గెలుపు మాత్రమే కాకుండా భారీ మెజార్టీ ఇచ్చినట్లయితే భువనగిరి నియోజకవర్గానికి మంచి పేరు, భవిష్యత్తు ఉంటుందని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతికి పాటుపడ్డ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో భవిష్యత్తు నడుస్తుందని అన్నారు. తన తండ్రి పైళ్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, పట్టణాన్ని నాలుగు దిక్కుల అభివృద్ధి చేసి రూపురేఖలే మార్చారని



పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాత అయిన ఎమ్మెల్యేను శేఖర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింత కృష్ణయ్య, తాడూరి బిక్షపతి, పందిళ్ళ భాస్కర్, గోమారి సుధాకర్ రెడ్డి, నాగారం సూరజ్, శివ, అజయ్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపురం, ములకలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 29న ఆలేరులో నిర్వహిస్తున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సేవాలాల్ సంఘం అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, వెంకటాపురం సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, పిఎసిఎస్ డైరెక్టర్లు భూక్య నర్సింలు, దుంబాల రామచంద్రయ్య, జేతిరామ్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లూనావత్ నవీన్ నాయక్, ములకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుండెబోయిన మల్లేశం, నాయకులు మాజీ ఎంపీపీ బోరెడ్డి



రాంరెడ్డి, కల్లూరి చిన్న నరసింహారెడ్డి, బానోతు భాస్కర్ నాయక్, లూనావత్ సూర్య నాయక్, బాదావత్ హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మామిడికుంట తండా నుండి లూనావత్ మాన్సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

బొమ్మలరామారం, (ప్రభాతవార్త):

మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయితీకి చెందిన జీవరాల తండా, బోటి మీది తండా, నుండి టిఆర్ఎస్ కి సంబంధించిన యువకులు సీనియర్ నాయకులు వార్డ్ మెంబర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తునికి మహేష్ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌చ పార్టీలోకి 40మంది చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎంపిటిసి దిరావత్ శ్రీహరి నాయక్, నాశమైన వెంకటేష్, కుతాడు యాదగిరి గుమ్మడి మహేష్, వార్డు నంబర్స్ మోతె రామ్ భాస్కర్,



నాయకులు ఇస్లావత్ పాండు, కాంగ్రెస్ గ్రామ శాఖ కాశమైన కనకరాజు, వద్యా సుధాకర్, వద్యా లోకేష్, వార్డ్ మెంబర్ ఇస్లావత్ మోతిరం, ఇస్లావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 29న ఆలేరు సీఎం సభను విజయవంతం చేయాలి


రాజాపేట (ప్రభాతవార్త):



ఆలేరులో జరగబోయే కేసీఆర్ బహిరంగ సభకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని శనివారం రాజాపేట మండల కేంద్రంలో నాగిర్తి రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించి 23 గ్రామాల నుండి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డు విస్తృత ప్రచారం

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని శిలోంబావిలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ కార్డుపై పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నోముల వెంకటరెడ్డి, ఎడ్డు వెంకటేశ్వర్లు, నాగం లక్ష్మారెడ్డి, మెట్టు శేఖర్ రెడ్డి, దొంతరబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ మండల కేంద్రం నుంచి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య నాయకత్వంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, మోటకొండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ద వెంకటేష్, గాజుల వెంకటేష్, భూమండ్ల శ్రీనివాస్, కొండ మహేష్, వడ్డబోయిన ఉపేందర్, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

మోటకొండూరు (ప్రభాతవార్త):



ఆదివారం ఆలేరులో జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను మండల ప్రజలు విజయవంతం చేయాలని జెడ్పిటిసి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో హాజరై ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జ్ఞానేశ్వర్ యూత్ కమిటీ అధ్యక్షునిగా ప్రవీణ్

వలిగొండ,(ప్రభాతవార్త :



మండలంలోని నాగారం గ్రామంలో జ్ఞానేశ్వర్ యూత్ కమిటీ సభ్యులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాగ గౌరవ అధ్యక్షునిగా వంగాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా వంగాల ఉదయ్ కుమార్, కోశాధికారిగా పాలేర్ల మహేష్‌లతో పాటు మరికొందరు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మైసోళ్ల మహేష్, బొడిగే చంద్రశేఖర్, నర్రి మహేష్, బర్ల రమేష్‌చ బర్ల శ్రీశైలం, బండ శ్రావణ్, వంగాల మహిపాల్, వంగాల సతీష్, రేఖ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున యువత తరలిరావాలి

రాజాపేట (ప్రభాతవార్త):



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆలేరు నియోజకవర్గంలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారని, ఈ సభకు రాజాపేట మండలం నుండి దాదాపుగా 1000 బైకుల వరకు రావలసిందిగా శనివారం రాజాపేటలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో రాజాపేట మండలం యూత్ అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ పిలుపునిచ్చారు. అలాగే ఆలేరు ఆశజ్యోతి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు కటకం స్వామి, రెడ్డబోయిన రాజు, ఎర్రగోకుల రాజు, మన్నే ప్రభాకర్, భీమగాని మధు గౌడ్, మండల యువజన నాయకులు మంత్రాల సుమాన్, కర్ల భానుచందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, తుంగ అక్షయ్, ఇటకాల క్రాంతి, తమ్ములి కపిల్, తండ వెంకటేష్ గౌడ్, కలకుంట్ల భాను, మోతుపల్లి బాలకృష్ణ, చాడ స్వామి, అజయ్, ఉప్పేంతలా కవీందర్, శ్రీకాంత్ నాయక్, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని నాసిరకంతో జాతీయ రహదారి డ్రైనేజీ నిర్మాణం

## డ్రైనేజీలో దిగబడుతున్న వాహనాలు

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*

నాణ్యత లేని నాసిరకం పనులతో నేరేడుచర్లలోని జాతీయ రహదారి డ్రైనేజీల్లో వాహనాలు దిగబడిపోతుండటంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంకా జాతీయ రహదారి నిర్మాణ పనులు స్వల్పంగా అక్కడక్కడ అసంపూర్తిగా ఉన్నప ్పటికీ పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి కానప్పటికీ చేపట్టిన డ్రైనేజీల్లో వాహనాలు దిగబడిపోవడంతో కాంట్రాక్టర్ల పనితనానికి అధికారుల పర్యవేక్షణ పని తీరుకు నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కోదాడ, మిరా ్యలగూడ వరకు 76.71 కిలోమీటర్లుకు రూ.360.66 కోట్లతో జాతీయ రహదారినిర్మాణం చేపట్టగా నేరేడుచర్ల ముని ్సపాల్టీ పరిధిలో 2022 ఏప్రిల్‌లో నిర్మాణం చేపట్టారు. పట్టణాలు, గ్రామాల పరిధిలో 4 వరుసల రహదారి, మిగిలిన ప్రాంతాల్లో 10 మీటర్ల రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. నేరేడుచర్ల పట్టణంలో మొదట డివైడర్, డ్రైనేజీ నిర్మాణం డిపిఆర్‌లో లేకపోవడంతో స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవతో డివైడర్ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారు. రహదారికి ఇరువైపులా చేపట్టిన డ్రైనేజీ నిర్మాణంలో పై భాగాన వాహనాల రాకపోకలకు తట్టుకునే విధంగా నిర్మించకపోవడం, తయారు చేసిన సిమెంట్ బిల్లలను వేయడం వలన డ్రైనేజీని గమనించక డ్రైనేజీపై భారీ వాహనాలు వెళ్లిన సమయంలో దిగబడి పోతుండటంతో వాహనచోదకులు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విధంగా



డ్రైనేజీ కుంగి వాహనాలు దిగబడుతుండటంతో రహదారి దాటే సమయంలో ఉండే డ్రైనేజీల పరిస్థితి కూడా ఈ విధంగానే ఉంటుందా అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇంకాఅక్కడక్కడ స్వల్పంగా రహదారి నిర్మాణ పనులు పూర్తి కాకుండానే ఈ విధంగా వాహనాలు దిగబడటంపట్ల విస్మయం వ ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా పట్టణంలో అంతర్గత రహదారులకు, పెట్రోల్ బంకులకు, ఇతర వాణిజ్య సంస్థలకు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా డ్రైనేజీలు నిర్మించారు.త్వరితగతిన డ్రైనేజీలు అస్తవ్యస్థమైతే మురుగు వాసనతోపాటు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న ందున జాతీయ రహదారి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పటిష్ ్టంగా డ్రేనేజీలను పునర్ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

---

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరిక

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*

నియోజకవర్గవ్యాప్తంగా చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్ ్టలో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గపరిధిలోని గరిడేపల్లి, పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాలకుచెందిన 50 మంది యువకులు ఎమ్మెలే ్య సైదిరెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్ ్టలో చేరిన వారికి పార్టీ కండువాకప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బిఆర్‌ఎస్ పార్టీ ధ్యేయమన్నారు. గత ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్ ్టతో గెలిపించారని, ఎమె ్మల్యేగా గెలిచిన తర్వాత తప్రజల్లో ఒకరిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న



గ్రామాల్లో హరిత నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పార్ ్టలో చేరిన వారిలో శీలం వెంకన్న, వేముల లక్ష్మణ్‌రాజు, వెంకటేష్, బండారు రాము, గుంజా ఉపేందర్, గోనెల రామకృష్ణ, కమల్, తులసీరాం, సాయిచరణ్, అచు ్యత్, యశ ్వంత్, వినయ్ తదితరులున్నారు.

---

# ఎంపి ఉత్తమ్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*

నల్లగొండ ఎంపి ఉత్తమ్‌పై బిఆర్‌ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ శనివారం పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాసెంటర్‌లో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే సైదిరెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను నామినేషన్లు వేసే రోజుకన్నా ముందుగా నవంబర్ 2వ తేదీలోపు అర్హులైన ప్రతి ఒక్కరికీప్రభుత్వ పథకాలు అందజేయాలని ఈసిని కోరగా …దానికి రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ మంత్రులు, స్థానిక ఎమె ్మల్యే సైదిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టేలా ప్ర భుత్వ పథకాలను ఎంపి ఉత్తమ్ నిలిపివేయాలని ఈసిని కోరినట్లు వక్రీకరించి అసత్యప్రచారాలు చేస్తున్న విధానాన్ని వారు పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో కాం గ్రెస్ అభ్యర్థులు 50వేల పైచిలుకు మెజార్టీతో గెలవబోతునా ్నరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కా ంగ్రెస్ ప్రచార కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికారు ్జన్,



మున్సి పల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, పిసిసి ప్రతినిది దొంగరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్ ముఖ్, గల్లా వెంకటేశ్వర్లు, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ముడెం గోపిరెడ్డి, జక్కుల మల్లయ్య, సైదామేస్త్రీ, అయిల వెంకన్న, ఎడవెల్లి వీరబాబు, కుక్కడపు మహేష్, వీరారెడ్డి, ముక ౦ంటి, భాస్కర్ తదితరులు

---

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర

## 70 లీటర్ల సారా, 1000 లీటర్ల బెల్లం వాష్ స్వాధీనం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*

నియోజకవర్గ పరిధిలోని మేళ ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో పలుచోట్ల బెల్ట్ షాపులపై ఎక్సై ్సజ్ సిబ ్బంది దాడులు నిర్వహించి 10మందిపై కేసు నమోదు చేయడంతోపాటు 24 లీటర్ల మద్యం, 33 లీటర్ల బీరును స్వాధీనపరుచుకున్నట్లు ఎక్సై జ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గరిడేపల్లి మండలంలో సారా అమ్ముతున్న కానుక అంజమ్మ నుండి 10 లీటర్ల నాటుసారా, పాత తండాకు చెందిన భూక్య బాషా బక్కమంతులగూడెంకు మోటార్‌సైకిల్‌పై నాటుసారాను సరఫరా చేస్తుండగా వాహనాన్ని సీజ్ చేసి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకునా ్నమన్నారు. గారకుంటతండాకు చెందిన గుగులోతు తులశ్యా, బుల్లిలు ద్విచక్ర వాహనంపై గరిడేపల్లికి 15 లీటర్ల సారాను తరలిస్తుండగా వారిని అరెస్ట్ చేసి వాహనాన్నిసీజ్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సై జ్ ఎస్‌ఐలు జగన్ మో హన ్‌రెడ్డి, దివ్య, వెంకన్న, సిబ్బంది రవి, నాగరాజు, ధనుంజయ, నాగయ్య,నరేష్,ప్రవీణ్‌లు త దితరులున్నారు.



---

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పౌర్ణమి అభిషేకములు, అర్చనలు

*మేళ్ళచెరువు అక్టోబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, విష్ణుసహస్రనామ పారాయణములు, మహాలక్ష్మిదేవి అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు, హారతులు, భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార ్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధను ంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చెరువులో నీటిని అడుగంటకుండా చర్యలు తీసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామ ఊర చెరువులోని నీటిని అడుగంటకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పెంచికల్‌దిన్న మత్యశాఖ సొసైటిసభ్యులు అధికారులను కోరారు. శనివారం సొసైటి సభ్యులు చెరువును పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ చెరువు పక్కన ఉన ్న రైతులు తమ పంటలను కాపాడుకోవడం కోసం మోటార్ల ద్వారా చెరువులోని నీటిని తోడేస్తున్నారని దీని ద్వారా చెరువులోఉన్న చేప పిల్లలు మృతిచెంది సొసైటికీ తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఉన్నతాధికారులు చొరవతీసుకొని చెరువులో నీటిని తోడకుండా చర ్యలు తీసుకోవాలని కోరారు. సొసైటి సభ్యులు ఇంజమూరి వెంకటయ్య, నాగయ్య, లచ్చయ ్య, రాములు, వెంకటయ ్య, సోమయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, భిక్షం, హరీష్, శ్రీను తదితరులు ఉన్నారు.

# ముస్లిం మైనార్టీ సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన ముస్లిం మైనార్టీ ఇమాంలు, మౌజన్‌లు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొనిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల కోసం షాదీఖానాలు, షాదీముబారక్ పథకం, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సహాయంతోపాటు మౌజన్‌లు ఇమాంలకు ప్రతినెల రూ.5వేల భృతి ప్రభుత్వం ఇస్తుందన్నారు. మైనార్టీల్లో ఉన్న పేదరికాన్ని తొలిగించేందుకు కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు గుర్తించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో



ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షఫీ, బాజిఉల్లా, ఇమ్రాన్, సాదిక్, నియోజకవర్గ మసీదుల ఇమాంలు, మౌజన్‌లు, మతపెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

తిరుమలగిరి 28 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామపంచాయతీ ఆవాస గ్రామం దుబ్బ తండాలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై దుబ్బ తండాకు చెందిన సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు ముడావత్ రవినాయక్, లకావత్ దస్లీ, హుస్సేన్, శ్రీను, వెంకన్న, బీకోజీ, హచ, సర్వన్, రాములు, మల్లేష్, నిమ్మ రామచంద్రు, వీరన్న, మహేష్, లింగన్న, నర్సింహం, సంతోష్, సతీష్, శ్రీకాంత్, సురేష్, రమేష్, భానోత్ నరేష్, భూక్య రాములును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ



పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమిలాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోమనర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు టిక్యా, ఉప సర్పంచ్ రవినాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గూడ నాగరాజు, రాకేష్, బోడ వెంకట్, కంబాల రాకేష్, యశ్వంత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లో అకస్మాత్తుగా మోగిన అలారం..పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్‌పి

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 28 (ప్రభాతవార్త)




సాంకేతిక లోపంతో..ఈవీఎంలు, వివిప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్ నుండి ఒక్కసారిగా మోగడంతో భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యారు. ఏమి జరిగిందో తెలియక అధికారులకు సమాచారం అందించారు. ఉరుకులు పరుగులతో జిల్లా కలెక్టర్ అర్.వి.కర్నన్, జిల్లా ఎస్‌పి అపూర్వరావులు చేరుకొని..పలు రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంఘటన శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చోటు చేసుకుంది. ఈవీఎంలను, వివిప్యాట్లును స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచి భద్రతా చర్యల్లో భాగంగా ఫైరింగ్ అలారాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం 8గంటల సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా అలారం మోగడంతో ఏమి జరిగిందో అర్థంకాని భద్రతా సిబ్బంది అధికారులకు సమాచారం అందించడంతో జిల్లా కలెక్టర్ అర్.వి.కర్నన్, ఎస్‌పి అపూర్వరావులు స్ట్రాంగ్‌రూమ్‌ల వద్దకు చేరుకొని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. అగ్నిమాపక అధికారులను పిలిచి పరిశీలించిన అనంతరం సాంకేతిక లోపం వలన అలారం మోగినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి, తహశీల్దార్ హరిబాబు, సిఐలు రాఘవేందర్, ఎ.నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐలు, పలు రాజకీయ పక్షాలకు చెందిన తిరునగరు భార్గవ్, ఎంఎ సలీం, దినేష్, కె.సత్యం, రవినాయక్, రేపాల పురుషోత్తంరెడ్డి, ఫరూక్, కుతుబుద్దీన్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

# తుంగతుర్తి సమరశంఖరావం సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):



తెలంగాణ జాతిపిత మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విచ్చేయుచున్న సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి ప్రధాత డా.గాదరి కిషోర్‌కుమార్ పిలుపు మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ 11వ వార్డులో గడప గడపకు తిరుగుతూ తుంగతుర్తి సమర శంఖారావం సభను జయ ప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. తిరుమలగిరి మున్సిపాలిటీ 11వ వార్డు ఇన్‌చార్జీలు వేల్పుల లింగయ్య, ఏమోజు రవిందర్, యెల్సోజు నాని, బేతు రాములు, కొత్త మహేష్, వేల్పుల యాదగిరి, చిరబోయిన మల్లయ్య, వేల్పుల అవిలయ్య, వేల్పుల కుమార్, చిరబోయిన సైదులు, పులిమామిడి నరేష్, వేల్పుల కొమరయ్య, బేతు సాంబయ్య, బేతు నర్సయ్య, చిరబోయిన వీరస్వామి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల విధులపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

తుంగతుర్తి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రొసిడింగ్ అధికారుల పాత్ర కీలకమైనది. ఈ ఎన్నికల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ గురుకులంలో మాస్టర్ ట్రైనర్లతో ప్రొసిడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రొసిడింగ్ అధికారులకు ఇచ్చే బుక్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలన్నారు. ఈ మేరకు ప్రొసిడింగ్ అధికారులకు ఫామ్ 12వ ఫారం ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని గాంధీపార్క్‌కు చెందిన కలకుంట్ల వెంకటేశ్వర్లు (35)పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జహంగీర్ తెలిపారు. గత కొన్నిరోజులుగా మద్యానికి బానిసై శుక్రవారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయంలో మద్యంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసిందన్నారు. మృతునికి భార్య భాగ్యలక్ష్మి, కుమార్తె భావన ఉన్నారు

# సమర శంఖారావం సభ ఏర్పాట్లు పూర్తి

తిరుమలగిరి 28 (ప్రభాతవార్త)



నేడు తిరుమలగిరి మండల కేంద్రంలో జరగనున్న తుంగతుర్తి సమర శంఖారావం సభ ఏర్పాట్లు శనివారం పూర్తి చేశారు. సిఎం కెసిఆర్ మధ్యాహ్నం రెండు గంటలకు సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని సభలో ప్రసంగించనున్నారు. సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

# కేంద్ర బలగాల వసతి ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

తిరుమలగిరి 28 (ప్రభాతవార్త)



అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో జిల్లాలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పారా మిలటరీ బలగాలకు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం పరిశీలించారు. పారా మిలటరీ బలగాలకు సదుపాయాలు, ఎలాంటి సమస్య ఉన్న నేరుగా సంప్రదించాలని కేంద్ర బలగాల సిబ్బంది, అధికారులతో చెప్పారు. వసతి ఏర్పాట్లలో ఏమైన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. వారికి సక్రమంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీ నాగభూషణం, సిఐ శివశంకర్, ఎస్ఐలు ప్రసాద్, సైదులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

తిరుమలగిరి 28 (ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తిరుమలగిరి మండల కేంద్రంలో పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే శనివారం పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి సూచనలు చేసి ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్ధరణ, వాహనాల మళ్లింపు పార్కింగ్ స్థలాల వద్ద వాహనాల నిలిపివేత లాంటి అనేక అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. సభకు బందోబస్తుగా అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు, పది మంది ఇన్స్‌పెక్టర్లు, 42 మంది ఎస్ఐలు మొత్తం 400 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారని తెలిపారు.



## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట గ్రామంలో ఇటీవల మరణించిన ఆగుల్ల సత్యయ్య కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున శనివారం రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, ఎర్రగోకుల వినోద్, కోయ మధు, మేకల రమేష్, గడ్డం కృష్ణ, భూక్య శ్రీను, తల్లపల్లి ప్రవీణ్, మంచల్ల శివ, స్వామి, బచల్ల సత్యం, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట గ్రామంలో మరణించిన అగుళ్ల సత్యయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రమేష్, లక్ష్మణ్, వెంకటేష్, రాజు, మహేష్, ప్రసాద్, బుజ్జయ్య, స్వామి, బాలరాజ్, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేవీ ఉద్యోగం పొందిన శ్రవణ్‌కు కాంగ్రెస్ సన్మానం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేటకు చెందిన ఆడేపు శ్రవణ్ కుమార్ ఇండియన్ నేవీలో ఎస్ఎస్ఆర్ ఆఫీసర్‌గా ఉద్యోగం దక్కడంతో కాంగ్రెస్ పార్టీ శనివారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రవణ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాన్వాయ్ దిగి, బుల్లెట్ ఎక్కిన మంత్రి

పెన్‌పహాడ్, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):



మండలంలోని మేఖ్యా తండా నుండి భక్తలాపురం వరకు ఎస్సారెస్పీ కాలువ పై రైడ్ చేస్తూ రైతులను పలుకరిస్తూ, బాగోగులను తెలుసుకుంటూ నాలుగు కిలోమీటర్ల మేర మంత్రి ద్విచక్ర వాహనంపై వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ, వినూత్న తరహాలో మంత్రి జగదీష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు

## చంద్రగ్రహణం సందర్భంగా మట్టపల్లి దేవాలయం మూసివేత

మఠంపల్లి అక్టోబర్ 28 (ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధాన ద్వారాన్ని అర్చకులు శనివారం సాయంత్రం 5.30నిలకు మూసివేశారు. శనివారం రాత్రి 1.04ల నుండి 2.23 ని.వరకు చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ ప్రధాన ద్వారాన్ని మూసి వేసినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్‌లు తెలిపారు. ఆదివారం ఉదయం దేవాలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 10 గంటల నుండి యధావిధిగా భక్తులకు దర్శనాలు, పూజలు, ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణం, వాహన సేవలు కొనసాగుతాయని భక్తులు గమనించాలని వారు కోరారు.

## ప్రజా గిరిజన అశీర్వరద సభను విజయవంతం చేయండి

హాలియా, (ప్రభాతవార్త, అక్టోబర్ 28:

ప్రజా గిరిజన అశీర్వద సభను హాలియాలోని మిర్యాలగూడ రోడ్డులో ఆదివారం నిర్వహిస్తున్నామని గిరిజన ప్రజలు, కార్యకర్తలు జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ప్రజా గిరిజన అశీర్వాద సభకు ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, నాగార్జునసాగర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ హాజరవుతారని బీఆర్ఎస్‌గిరిజన కార్యకర్తలు , ముఖ్య నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి

భూదాన్ పోచంపల్లి,(ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి, లక్ష్మణ్‌నగర్, మార్కెండేయ నగర్, ప్రకాష్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, బిఆర్ఎస్ గెలుపే దిశగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, చిలువేరు బాల నరసింహ, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో జరిగే కేసీఆర్ ప్రజా ఆశీర్వదా సభను విజయవంతం చేయండి

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త:



ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ ఆలేరు ప్రజా ఆశీర్వదా సభకు భారీ ఎత్తున కదిలి ఆలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విజయం కోసం బాటలు వేయాలని కోరుతూ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి గ్రామశాఖ అధ్యక్షులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా రైతుబంధు డైరెక్టర్ కోరే భిక్షపతి, సర్పంచ్ సామ తిర్మల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పంజాల స్వామి, నాయకులు సామ పద్మారెడ్డి, సామ వెంకట్ రెడ్డి, కొత్తపల్లి మారయ్య, దేవిరెడ్డి నారయణ రెడ్డి, మాధ సత్తయ్య, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బీఆర్ఎస్ ఇంటింటి బొట్టు కార్యక్రమం

రాజాపేట (ప్రభాతవార్త:



రాజాపేటలో ఆలేరు అభివృద్ధి ప్రదాత గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల లక్ష్మి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సందిల వాణి భాస్కర్ గౌడ్, సర్పంచులు బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, చెరుకు విజయ కనకయ్య, ఎంపీటీసీ శ్రీలత, మాడవత్ రాణి, సిరిపంగ లక్ష్మి, సట్టు తిరుమలేశ, గోపగాని యాదగిరి గౌడ్, మాడిశెట్టి సత్యనారాయణ, ఎర్రగోకుల జశ్వంత్, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, సిద్దులు వరిమడ్ల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధిలా వాణి భాస్కర్ గౌడ్ మహిళలకు నుదుట తిలకముదిద్ది కారు గుర్తుకు ఓటు వేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## జర్నలిస్టు సహాయం అందజేత

రాజాపేట (ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో వడపర్తి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబానికి చీర బీరప్ప జ్ఞాపకార్ధం వారి కుమారులు విలేఖరి చీర మహిపాల్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీర శ్రీనివాస్, బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మోటె చంద్రయ్య, జూకంటి వీరయ్య, జూకంటి రాములు, జానకి రాములు, గౌర బక్కయ్య, మోత్కుపల్లి నవీన్, అజ్గర్, బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

తుర్కపల్లి (ప్రభాతవార్త:



ఆలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్, గొల్లగూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తుర్కపల్లి మండల నాయకులు గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాంగల కిష్టయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దోనికల వెంకటేష్, తుర్కపల్లి మండలం ఓబీసీ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, తిరుమలాపూర్ ఉప సర్పంచ్ వెంకటేష్, గొల్లగూడెం పల్లెపాడు గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, జాగిలాపురం సతీష్, పంచాంగంలో పాంగాల బాలకృష్ణ, గురు శ్రీశైలం, సుగ్రీవ చారి తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోట విజయ్ నియామకం

తుర్కపల్లి (ప్రభాతవార్త:




తుర్కపల్లి మండల బిఆర్ఎస్ యువజన విభాగం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కోట విజయ్‌ను నియమిస్తున్నట్లు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట విజయ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన డిసిసిబి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు రమేష్, గుడిపాటి కర్ణాకర్ రెడ్డి, చందర్ నాయక్, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు సీస భరత్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఐలేష్ యాదవ్, నాగపురి రాంబాబు, కొండం రఘురాములు, రాగుల మహేష్, మాధవరం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దొనికెన వెంకటేష్ యాదవ్

తుర్కపల్లి (ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా తుర్కపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొనికెన వెంకటేష్ యాదవ్‌ని శనివారం నియమించారు. నియామక పత్రాన్ని పిసిసి మెంబర్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్, మోహన్‌బాబు నాయక్, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు బిఆర్ఎస్సే కరెక్ట్ పార్టీ

## తెలంగాణకు పర్యాయ పదం కెసిఆర్

## మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి




**కొండమల్లేపల్లి 28 ప్రభాతవార్త :** తెలంగాణకు బిఆర్ఎస్ కరెక్ట్ పార్టీ అని తెలంగాణకు పర్యాయ పదం కెసిఆర్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేది మన ప్రభుత్వమే అని యుద్ధానికి బిఆర్ఎస్ సైనికులు సన్నద్ధం కావాలని గడగడపకు మెనిఫెస్టో చేర్చే బాధ్యత బిఆర్ఎస్ శ్రేణులదేనని అన్నారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అని మెనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బిఆర్ఎస్ పార్టీదేనని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని పథకాల లబ్ధిదారులంత బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని సూచించారు. సిఎం కెసిఆర్‌ను మరోసారి ఆశీర్వదించి దేవరకొండ ఎమ్మెల్యేగా రవీంద్రకుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. రైతు బంధును అడ్డుకునేలా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్‌ను బొంద పెట్టాలన్నారు. ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని కాంగ్రెస్‌లో సిఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు గ్యారంటీ ఇవ్వాలన్నారు. 31న సాయంత్రం 3 గంటలకు దేవరకొండలో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు 60 వేల మంది హాజరుకానున్నారని ఇంటికొకరు చొప్పున పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కెసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అమిత్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మెన్లు, రైతు బంధు అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇ -ఫైలింగ్ సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**
టిడిఎస్, టిసిఎస్‌ల గురించి వివిధ శాఖల డిడిఓలకు, ట్రెజరీ శాఖ అధికారులకు ఇండియన్ రెవిన్యూ సర్వీస్ అధికారులకు అవగాహన కలిగించారు. ఐఆర్ఎస్ అధికారులు కె.మేఘనాథ్ చౌహాన్, కమీషనర్ ఇన్‌కంటాక్స్, టిడిఎస్ అరవిందక్షన్ అదనపు కమీషనర్, ఇన్‌కంటాక్స్, రేంజ్2, హైద్రాబాద్, శ్రీమతి అదితి గోయల్, జాయింట్ కమీషనర్ అఫ్ ఇన కం టాక్స్, డా.పి.సుధాకర్‌నాయక్, ఇన్‌కం టాక్స్ డిప్యూటీ కమీషనర్‌లు టిడిఎస్, టిసిఎస్‌పై అవగాహన కలిగించారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ పాల్గొన్నారు. శనివారం నాడు కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో వివిధ శాఖలకు చెందిన డిడిఓలకు టిడిఎస్, టిసిఎస్ విధానాల గురించి అవగాహన కలిగించారు. ఉద్యోగులకు సంబందించిన టిడిఎస్, టిఎస్ రిటర్న్ దాఖలు చేసేటప్పుడు అన్ని వివరాలు థర్డ్ పార్టీ ద్వారా చేయడం జరగుతుందని, వారి ద్వారా రిటర్న్‌లో సమస్యలు, అవకతవకలు, దుర్వినియోగం జరగుకుండా ఈ విషయంలో డిడిఓలు మీరు టిడిఎస్ రిటర్న్ను చేసినకా మరొకసారి రికన్సిలేషన్ ద్వారా ఆ వివరాలను విధిగా చెక్ చేయాలి ్సందిగా ఆయన సూచించారు. ఇటీవల కొన్ని కొన్ని అవకతవకలు సంఘటనలు కొన్ని ప్రాంతాల్లో వెలుగు చేసాయని తెలిపారు. 24జి స్టేట్‌మెంట్, టిడిఎస్, టిసిఎస్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక కార్యాలయాలకు సంబందించిన చెల్లింపులలో భాగంగా టిసిఎస్ చేసేటప్పుడు వాటికి సంబందించిన జిఎస్టి, టాన్, బిన్, పాన్ మొదలగు నెంబర్లను సరిచూసుకుని చెల్లింపులు చేయాలని తెలిపారు. అధికారులు ఇక నుండి అయినా తమ ఆదాయ పన్ను వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. ఇ -ఫైలింగ్ సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అన్ని విషయాలకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించి అవగాహన కలిగించారు. అంతకుముందు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాంగా ఐఆర్ఎస్ అధికారులు రెండు బృందాలుగా స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల రెసిడెన్షియల్ స్కూకల్‌లో పాఠశాల పరిశు భ్రత, మన పరిసరాల పరిశు భ్రతపై ఇన్‌కం టాక్స్ కమిషనర్ మేఘనాథ్ చౌహాన్, అడిషనల్ కమిషనర్ అరవిందాక్షన్‌లు అవగాహన కలిగించారు. అదేవిధంగా 2వ టీం నార్కెట్‌పల్లిలోని వెనుకబడిన తరగతుల రెసిడెన్షినల్ పాఠశాలో స్వచ్ఛత హీ సేవాలో భాగంగ విద్యార్థులకు ఇన్‌కం ట్యాక్స్ జాయింట్ కమీషనర్ శ్రీమతి అజిత్ గోయల్, డిప్యూటీ కమిషనర్ సుధాకర్‌నాయక్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధానం, ఈవీఎం యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్ హనుమంతు జెండ





**భువనగిరి ప్రభాతవార్త :** పోలింగ్ విధానంపై, ఈవీఎం యంత్రాలపై పీఓ, ఏపీఓలకు సరైన శిక్షణ, అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. శనివారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 8 మంది, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 10 మంది అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లతో ఆయన సమావేశమై మాట్లాడుతూ.. ఈనెల 31, నవంబర్ 1వ తేదీన రెండు రోజుల పాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నాలుగు బ్యాచులతో బ్యాచుకు 500 మంది చొప్పున మొత్తం 2వేల మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, వారు నిర్వహించవల్సిన విధులు, బాధ్యతలు, రిపోర్టులు, స్టాట్యుటరీ కవర్స్, నాన్ స్టాట్యుటరీ కవర్స్ వినియోగం, ఈవీఎం, యంత్రాలపై అవగాహన, వారి సందేహాలను నివృత్తి చేయడం వంటి కార్యక్రమాలను సరైన అవగాహన కల్పించాలని తెలిపారు. నవంబర్ 30వ తేదీ పోలింగ్ రోజునన పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేపట్టడంపై సరైన శిక్షణ అందించాలని, అందుకోసం కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్లపై అవగాహన కలిగించాలని, అలాగే ముఖ్యమైన అంశాలపై వివరించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, కవర్స్, ఫార్మాట్స్ సరైన విధంగా నింపేలా చెప్పాలని, చెక్ లిస్టు ప్రకారం పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం, మార్క్ కాపీలు చెక్ చేసుకోవడం, పోలింగ్ కేంద్రాలలో సెటప్ చేసుకోవడం, పోలింగ్ ఏజెంట్ల నియమాకం, ఓటరు స్లిప్ కాకుండా ఓటు వేయడానికి వెంట తీసుకువచ్చే 12 రకాల గుర్తింపు కార్డుల పట్ల అవగాహన కలిగించాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు సరైన సమయానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, పిఓ, ఏపీఓలకు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలలో చెప్పవలసిన అంశాలు, విధులు, బాధ్యతలను అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరనాథ్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను పంపిస్తున్న ప్రభుత్వ డాక్టర్లు

## - ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

## - వైఎస్ఆర్‌సీపీ నాయకుడు అతహర్ డిమాండ్



**భువనగిరి ప్రభాతవార్త :** కమిషన్‌ల కోసం పేద ప్రజలను పీడిస్తూ డెలివరీకి వచ్చిన ప్రజలను ఎదో సాకు చూపి ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిన భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ జిల్లా నాయకులు అతహర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కాన్పు కోసం వచ్చిన కందుకూరుకు చెందిన బడే జ్యోతి అనే మహిళకు బీపీ పెరిగిందని సాకుతో గాంధీ ఆసుపత్రికి వెళ్లాలని సూచించిన ఏరియా ఆసుపత్రి డాక్టర్లపై, సూపర్డెంట్ చిన్న నాయాక్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అతహర్ మీడియాతో మాట్లాడుతూ.. తనకు కందుకూరుకు చెందిన జ్యోతి కుటుంబ సభ్యులు ఫోన్ చేసి విషయాన్ని వివరించగా తక్షణమే సూపరిండెంట్ చిన్న నాయక్‌కు ఫోన్ చేయగా నేను డ్యూటీలో ఉన్న జ్యోతి డాక్టర్‌కి చెప్పాను బీపి తగ్గించి డెలివరీ చేయమని చెప్పానని చెప్పడం జరిగిందని తెలిపారు. కానీ కొద్దిసేపటి తర్వాత మళ్లీ వారు ఫోన్ చేసి వాళ్ళు డెలివరీ చేయడం లేదు, గాంధీ ఆసుపత్రికి వెళ్లాలి అంబులెన్స్ రెడీ చేసుకోమని చెప్పడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. మళ్లీ తక్షణమే చిన్న నాయక్‌కు ఫోన్ చేయగా నేను చేప్పేశాను జ్యోతి డాక్టర్‌కి అని చెప్పగా తక్షణమే వారి బంధువులకు ఫోన్ ద్వారా చెప్పగా వారు లేదు సార్ మేము వెళ్లిపోయాము, ఏరియా ఆసుపత్రి దగ్గర వేరే ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో డెలివరీ కోసం వచ్చామని చెప్పడం జరిగిందని వాపోయారు. భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే కొంతమంది డాక్టర్లు గాని సూపర్డెంట్ చిన్న నాయక్ గాని డబ్బులకు ఆశపడి పేద ప్రజలను ప్రైవేటు ఆసుపత్రులకు పంపుతూ అక్కడి నుండి కమిషన్లు తీసుకోవడం సిగ్గు చేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై యాదాద్రి జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపించి సూపర్డెంట్‌ను సస్పెండ్ చేయాలని, అదేవిధంగా డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అతహర్ డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆదివారం కోదాడ పర్యటన సందర్భంగా బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలు పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్. సిబ్బందికి సూచనలు చేసి ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా పని చేయాలని. ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్ధరణ, వాహనాల మల్లింపు పార్కింగ్ స్థలాల వద్ద వాహనాల నిలిపివేత లాంటి అనేక అంశాలై సిబ్బందికి సూజనలు చేసినారు. బందోబస్తు నందు అదనపు ఎస్పి. నలుగురు డిఎస్పిలు, 10మంది ఇన్స్పెక్టర్‌లు, 35మంది ఎస్ఐలు మొత్తం 400 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తించనున్నారు.